ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 24, ఆగష్టు 2025 | 16 పేజీలు



# సీతారామ సాక్షిగా అక్రమ దందా

- పంపు హౌస్‌కు కూత వేటు దూరంలోనే..
- అనామతు పత్రాలతో అక్రమ రవాణా..
- సహకరించే అధికారుల్వెరు..
- కంచే చేను మేస్తుందా..రక్షకులు రాజీ పడ్డారా..
- వేలకోట్ల రూపాయల ప్రాజెక్టుకు సెక్యూరిటీ కరువు...




అక్రమాల పుట్టలు సీతారామ ప్రాజెక్టు గుట్టలు. కోట్ల రూపాయల విలువైన సంపద కళ్ళ ముందు కొల్లగొడుతున్నా అధికారులు ఏమిచేస్తున్నారు. నియమ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ రవాణా చేసి లాభాల్లో భాగాలు పెట్టుకుంటున్నారా.అసలు భాగస్తులెవరు,ఈ దందాలో,తీగ లాగితే డొంక కదిలినట్లు ఈ అక్రమ దందా విషయంలో ఒక్కొక్కరు బయటికి వస్తున్నారు. ఈ దందా గురించి చెప్పాలంటే రాస్తే రామాయణం, చెప్పితే మహాభారతం అంత వుంటది.ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి.అనామతు అనుమతులతో అధికారుల అండదండలతో అక్రమ మాఫియా చేసి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారు.అసలు టిజిఎండిసి దగ్గర ఎన్ని క్యూబిక్ మీటర్ల కు డెవలపర్ అనుమతి తీసుకున్నాడు.అనుమతి తీసుకుంటే నియమ నిబంధనలు పాటిస్తున్నారా,250 క్యూబిక్ మీటర్ల అనుమతితో 51000 రూపాయలు డిడి తీశారు.

అశ్వాపురం,ప్రభాతవార్త

2వ పేజీలో...



## విద్యార్థులు సృజనాత్మకతే బ్యాగ్ లెస్ డే ఉద్దేశం : కలెక్టర్ అనుదీప్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారం బ్యాగ్ లెస్ డే అమలు
మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం.. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం
ఇందిరనగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అనుదీప్

2 లో..

## వీడుతున్న వరద..

### క్రమంగా తగ్గుతున్న గోదావరి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గుతుంది. ఈ యేడు రెండు ప్రమాద హెచ్చరికలను దాటి గరిష్టంగా 51.90 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహించింది. కాగా ఈ ఎత్తుకు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుని తరువాత 4 గంటలు నిలకడగా ఉండి తగ్గుముఖం పట్టింది. శుక్రవారం రాత్రి 9 గంటలకు 42.80 అడుగులకు చేరిన వెంటనే సబ్ కలెక్టర్ ప్రమాద హెచ్చరికలన్ని ఉపసంహరించారు.



2వ పేజీలో...



## రోడ్డంతా నాసిరికమే..

2 లో..

- ఆరు నెలల్లోనే నెర్రలు భారీన దుస్థితి..
- కాసులకు కక్కుర్తి పడినట్లు బహిరంగ ఆరోపణలు..
- రోడ్డుపైభారీ వాహనాలు వెళ్తే చిత్తడే అంటూ విమర్శలు..
- కోట్ల ప్రజాధనంతో నిర్మించిన రోడ్డు వర్షార్పణం
- నిబంధనలను తుంగలో తొక్కిన గుత్తేదారులు...

చింతకాని ప్రభాతవార్త : కోట్ల రూపాయల నిధులను జేబులు నింపుకొని కేవలం పక్కనే ఉన్న తుమ్మలమ్మ చెరువు మట్టితో తూతూ మంత్రంగా రోడ్డు పనులను ముగించి మిగిలిన కోట్ల రూపాయల డబ్బులను జేబులు నింపుకున్న ఓ బడా కాంట్రాక్టర్ వ్యవహారం... గుత్తేదారుకు మద్దతుగా కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న ప్రజల చిరకాల కోరికను తుంగలో తొక్కుతూ కనీసం నిర్మాణ పనుల పర్యవేక్షణ కూడా చేయని పిఆర్ అండ్ ఇరిగేషన్ అధికారులు... వివరాలు 2లో..

# రోడ్డుంతా నాసిరికమే....

ఆరు నెలల్లోనే నెర్రలు భారీన దుస్థితి..

కాసులకు కక్కుర్తి పడినట్లు బహిరంగ ఆరోపణలు....

రోడ్డుపైభారీ వాహనాలు వెళ్తే రోడ్డంతా చిత్తడే అంటూ విమర్శలు....

కోట్ల ప్రజాధనంతో నిర్మించిన రోడ్డు వర్షార్పణం

నిబంధనలను తుంగలో తొక్కిన గుత్తేదారులు...

బాధ్యత విస్మరించి విధుల్లో అలసత్వం వహించిన అధికారులు ...

కన్నెత్తి చూడని క్వాలిటీ కంట్రోల్ అధికారులు...

చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు....

**చింతకాని ప్రభాతవార్త** : కోట్ల రూపాయల నిధులను జేబులు నింపుకొని కేవలం పక్కనే ఉన్న తుమ్మలమ్మ చెరువు మట్టితో తూతూ మంత్రంగా రోడ్డు పనులను ముగించి మిగిలిన కోట్ల రూపాయల డబ్బులను జేబులు నింపుకున్న ఓ బడా కాంట్రాక్టర్ వ్యవహారం...గుత్తేదారు కు మద్దతుగా కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న ప్రజల చిరకాల కోరికను తుంగలో తొక్కుతూ కనీసం నిర్మాణ పనుల పర్యవేక్షణ కూడా చేయని పిఆర్ అండ్ ఇరిగేషన్ అధికారులు... అన్ని కోణాల్లో అధికార యంత్రాంగం రాజకీయ నాయకులు సదరు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై విచ్చలవిడిగా ఇష్టారీతిన నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన బాగోతంపై వార్త ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళితే, మండల పరిధిలోని నాగులవంచ శివారు నుంచి వయా తుమ్మలమ్మ చెరువు చింతకాని వరకు రహదారి నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ. 5 కోట్ల 40 లక్షల రూపాయలను డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క నిధులను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇదే అదునుగా భావించి సదరు వర్క్ ఆర్డర్ సంపాదించుకున్న ఓబడా కాంట్రాక్టర్ తనకు ఇష్టరాజ్యంగా నిబంధనలను , నాణ్యతను తుంగలో తొక్కి ఏకంగా రోడ్డు నిర్మాణం మొత్తం తుమ్మలమ్మ చెరువు మట్టితోనే నిర్మించడం జరిగిందని విమర్శలు వెలువెత్తూతున్నాయి. అసలు రోడ్డు నిర్మాణానికి ఎర్రటి గ్రావెల్ తోలాలి అంతేకాకుండా రోడ్డుకి ఇరువైపులా ఎర్ర గ్రావెల్తోనే నింపాలి అలా నింపటమే కాకుండా రోడ్డు నిర్మాణానికి వెయిట్ మిక్స్, కాంప్లెక్స్ న్ తిక్స్ ,బిటిక్స్ వంటి నాణ్యమైన మెటీరియల్ తో సరిపడ వాడాలిసిఉంటుంది. ఇందుకు భిన్నంగా ఈ రహదారి నిర్మాణానికి నిబంధనలను తుంగలో తొక్కి మొత్తం నాసిరకంగా అరకోరగా మెటీరియల్ ను వాడి నిర్మాణం పనులను మమ అనే రీతిలో పూర్తి చేయడం ప్రస్తుతం విమర్శలకు తావిస్తోంది. నిర్మాణ పనులు పూర్తయి కనీసం ఆరు నెలలు కూడా పూర్తిగాక ముందే ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్న కోరికలు తీర్చే దిశలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూడాలనుకున్న ఆయన ఆశలకు భంగం కలిగి రీతిలో కాంట్రాక్టర్ నిర్మాణ పనులను పూర్తి చేయడం విమర్శలకు తావిచ్చేదిగా మారింది. సదరు కాంట్రాక్టర్ తుమ్మలమ్మ చెరువులో ఉన్న మట్టిని మొత్తాన్ని రోడ్డుకు తోలి ఆ రోడ్డుపైన తూతూ మంత్రంగా తారుపోసి చేతులు దులుపుకున్నడంటే కాంట్రాక్టర్ భరి తెగింపు ఏ స్థాయిలో ఉందో చూస్తే అర్థమవుతుంది. అసలు రోడ్డు నిర్మాణానికి చెరువు మట్టి అనుమతులు ఇవ్వకూడదు. ఒకవేళ అనుమతులు ఇచ్చిన గాని పంచాయతీరాజ్ అధికారులు ఆ మట్టి రోడ్డు నిర్మాణానికి పనికొస్తుందో లేదో మట్టి నమూనా పరీక్షలు చేసి తీసుకోవలసి ఉంటుంది. అలా తీసుకోవాలంటే ఇరిగేషన్ అధికారుల దగ్గర నుంచి ఒక్కొక్క క్యూబ్ మీటర్ కి 130 రూపాయలు చొప్పున ధర చెల్లించి ఎన్ని వేల క్యూబిక్ మీటర్లు మట్టి కావాలో దానికి చలానా తీసిన తర్వాతనే పర్మిషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అది కూడా రహదారుల నిర్మాణానికి చెరువుమట్టి వాడకానికి వినియోగించారన్న కనీసం నిబంధనను పరిగణలోకి తీసుకొని అధికారులు ఇటువంటి నిబంధనలను పాటించకుండా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు తిలాపాపం తల పిరికెడు అన్న రూపంలో ఏమీ పట్టనట్టుగా మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని ధైర్యంతో అధికారులు అనుమతులు మంజూరు చేశారంటే దీని వెనక రహస్యం మతలబ్ ఏంటో తెలియాల్సి ఉంది. సదరు కాంట్రాక్టర్ చెరువు మట్టితో పాటు రైతుల పంట పొలాల్లో ప్రక్కన 12 అడుగుల మేర కందకం తీసి రోడ్డు రోడ్డుకి ఇరువైపులా పోయటంతో రైతుల పంట పొలాల్లో ఉన్న పైపులైన్లు కూడా పగిలిపోవటం జరిగిందని స్థానికులు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదంతా ఒక భాగమైతే క్వాలిటీ కంట్రోల్ అధికారులను సైతం రాజకీయ ఒత్తిళ్లకు లొంగి కనీసం ప్రజాధనంతో నిర్మించిన అభివృద్ధి పనులను పరిశీలించాలన్న విధిని విస్మరించడం పరిస్థితులకు అద్దం పడుతుంది. చెరువులో కొమ్మలు చూసి అవి గేదెలే అన్నట్లు బ్రమ పడిన చందంగా కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే బిల్లులు చేస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. ఇంత జరుగుతున్నా గాని సంబంధిత అధికారులు కనీసం పర్యవేక్షి ంచాల్సి న అధికారులు చూడకపోవటం సదరు కాంట్రాక్టర్ ని మందలించకపోవడంతో వీరి వెనక దాగి ఉన్న రహస్యం ఏంటో అర్థం అవుతుందని, రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు పలువురు బహిరంగంగానే గుసగుసలాడుతున్నారు. ఇ ప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోట్ల రూపాయలతో నాసిరకంగా వేసిన రోడ్డు నిర్మాణాన్ని నాణ్యమైన రోడ్డు నిర్మాణంగా మార్చాలని సదర కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### నాణ్యమైన రహదారి నిర్మిస్తున్నము..పి ఆర్ జె ఇ రోహిత్

తుమ్మలమ్మ సాక్షి గా రోడ్డంతా నాసిరికంగా నిర్మిస్తున్నారని వార్త ప్రతినిధి పీ ఆర్ జే ఈ రోహిత్ ను వివరణకు వారగా అలాంటిదేమీ లేదనీ నాణ్యమైన రహదారి నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు

# విద్యార్థులు సృజనాత్మకతే బ్యాగ్ లెస్ డే ఉద్దేశం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారం బ్యాగ్ లెస్ డే అమలు

మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం .. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం

ఇందిరనగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్యాలను తిలకించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 23, ప్రభాత వార్త** : విద్యార్థుల్లో అభిరుచి, ఆసక్తిని బట్టి ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పిల్లలకు చదువుల ఒత్తిడిని తగ్గిస్తూ, ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. శనివారం, నెలలో నాలుగవ శనివారం నిర్వహించే బ్యాగ్ లెస్ డే కార్యకమంలో భాగంగా స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు కాగితపు బొమ్మలు పూలతో కలిపి చేసిన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడంతో కలెక్టర్ మురిసిపోయారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్, పోస్టర్ డిజైనింగ్, ఫజిల్స్ సాల్వింగ్, పేపర్ తో చేసిన పలు ఆకృతులను కలెక్టర్ తిలకించారు. నృత్యం, సంగీతం, పలు గీతాలు, గేయాలాపన, ప్రసంగాలు వంటి ప్రదర్శనలను ఆస్వాదించారు. ముఖ్యంగా మట్టి, పిండితో వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..పాఠశాలల్లో విద్యార్థులపై పుస్తకాలు, హోంవర్క్ బరువును తగ్గించి, ఆటపాటలు, క్రీడలు, కళలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు కల్పించడం, చదువులపై ఏకాగ్రత పెంచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కసారైనా పాఠశాలలకు తీసుకెళ్లకుండా ఆనందాన్ని కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల సందర్శన, సైన్స్ ప్రయోగాలు, విద్యపై స్కిట్, పతంగుల తయారీ, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత కార్నర్, రంగోలి, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, బేస్డ్ లెర్నింగ్, ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు.విద్యార్థులు తమ ఉత్తమ రచనలను కళాత్మక రూపంలో ప్రదర్శించడానికి ఆసక్తిగా పాల్గొంటారని, సెలవుదినానికి ముందు రోజు విద్యార్థులు సంతోషంగా ఉండటం చాలా బాగుంటుందని అన్నారు. సమూహంగా నైపుణ్య కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి నెలలో నాలుగో శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ లెస్ డే గా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పండుగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని కలెక్టర్ కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి, పర్యావరణ హిత మట్టి గణపతులకు ప్రాధాన్య మిద్దామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. కలెక్టర్ సందర్శన సమయంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

## వీడుతున్న వరద.. క్రమంగా తగ్గుతున్న గోదావరి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త** : భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గుతుంది. ఈ యేడు రెండు ప్రమాద హెచ్చరికలను దాటి గరిష్టంగా 51.90 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవాహించింది. కాగా ఈ ఎత్తుకు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుని తరువాత 4 గంటలు నిలకడగా ఉండి తగ్గుముఖం పట్టింది. శుక్రవారం రాత్రి 9 గంటలకు 42.80 అడుగులకు చేరిన వెంటనే సబ్ కలెక్టర్ ప్రమాద హెచ్చరికలన్ని ఉపసంహరించారు. శనివారం ఉదయం 9 గంటలకు 38.50 అడుగులకు చేరుకోగా, 12 గంటల సమయానికి 37.60 అడుగులకు చేరింది.

అదేవిధంగా రాత్రి 8 గంటల సమయంలో 35.80 అడుగుల వద్దకు నీటిమట్టం చేరి దిగువకు పయనవుతుంది. గోదావరి తగ్గడంతో కళ్యాణకట్ట వద్ద బురద తెప్పలు పైకి తేలి ఆడాయి. దీంతో పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో బురదను తొలగించారు. గోదావరి క్రమేపీ తగ్గుతుండడంతో అటు అధికార యత్రాంగం, పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# సీతారామ సాక్షిగా అక్రమ దందా..

అనామతు పత్రాలతో అక్రమ రవాణా..

పంపు హౌస్‌కు కూత వేటు దూరంలోనే..

సహకరించే అధికారులెవ్వరు..

కంచే చేను మేస్తుందా..రక్షకులు రాజీ పడ్డారా..

సెలవులు వచ్చాయా, ఎందుకు ఆలస్యం

వేలకోట్ల రూపాయల ప్రాజెక్టుకు సెక్యూరిటీ కరువు...

**అశ్వాపురం,ప్రభాతవార్త,**

అక్రమాల పుట్టలు సీతారామ ప్రాజెక్టు గుట్టలు.కోట్ల రూపాయల విలువైన సంపద కళ్ళ ముందు కొల్లగొడుతున్నా అధికారులు ఏమిచేస్తున్నారు. నియమ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ రవాణా చేసి లాభాల్లో భాగాలు పెట్టుకుంటున్నారా.అసలు భాగస్తులెవరు,ఈ దందాలో,తీగ లాగితే డొంక కదిలినట్లు ఈ అక్రమ దందా విషయంలో ఒక్కొక్కరు బయటికి వస్తున్నారు. ఈ దందా గురించి చెప్పాలంటే రాస్తే రామాయణం, చెప్పితే మహాభారతం అంత వుంటది.ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి.అనామతు అనుమతులతో అధికారుల అండదండలతో అక్రమ మాఫియా చేసి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారు.అసలు టిజిఎండిసి దగ్గర ఎన్ని క్యూబిక్ మీటర్ల కు డెవలపర్ అనుమతి తీసుకున్నాడు.అనుమతి తీసుకుంటే నియమ నిబంధనలు పాటిస్తున్నారా,250 క్యూబిక్ మీటర్ల అనుమతితో 51000 రూపాయలు డిడి తీశారు.వాళ్ళు తోలే తొలకానికి గట్టిగా మూడు నాలుగు గంటలు తొలితే అయిపోతుంది.కానీ గత ఇరవై రోజులుగా అదే 250 క్యూబిక్ మీటర్ల మట్టి కి ఉన్న అనుమతి పత్రాలను చూపిస్తూ దందా కు తెర తీశారు.ఈ అనుమతి కూడా ఉన్నత అధికారులు మాత్రమే ఇచ్చారు,వారి కింద ఉన్న దిగువస్థా యి అధికారులు అనుమతించారా, లేదా అన్న సందేహము లేకపోలేదు.ఒకవేళ వీరు కూడా అనుమతులు ఇచ్చినట్లయితే ఆ తొలకాలు ,మట్టిని రవాణా చేసే వాహనాల నంబర్లను పర్మిషన్ లెటర్ లో రాయాలి,కానీ ఆది లేదు,తొలకాలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం అయిదు గంటల లోపే అనుమతి ఉంటుంది మరి రేయి లేదు పగలు లేదు 24 గంటలు తొలకాలకు అనుమతులు ఇచ్చిన అధికారులెవ్వరు అనేది తేలాల్సి ఉంది.సెలవులు వచ్చినాయా, ఇంకెందుకు ఆలస్యం. సెకను కూడా ఖాళీగా ఉండదు.మట్టి రవాణా చేసే ప్రాంతం నిర్దిష్టంగా గుర్తింపబడి వుండాలి.మరి చుట్టూ 100 కిలో మీటర్ల పరిధిలో భూమి గుండ్రంగా ఉన్నట్లు ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి ఎలా తోలుతారు.మట్టి ఎత్తే ప్రదేశం కూడా అధికారులచే గుర్తింపబడి వుండాలి.అదంతా అధికారులకు తెలియకుండా జరుగుతుందా ఒకవేళ అలా జరిగితే మైనింగ్ అధికారులు,సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉన్నత అధికారులు ఏమి చేస్తున్నారు.పర్యవేక్షణ లోపించిందా,వేల కోట్లు పెట్టి నిర్మించిన ప్రాజెక్టు కు సెక్యూరిటీ సిబ్బంది లేరా,లేదా తెలిసే జరుగుతుందా, రక్షకులే రాజీ పడి రాజమార్గం వేశారా అన్న సందేహమూ ప్రజల్లో లేక పోలేదు.ఇదంతా ఇలా ఉంటే ఇక క్రషర్ మిల్లుల సంగతి ఇంకోటి,ఏజెన్సీ ప్రాంతంలో అసలు క్రషర్ మిల్లులకు పర్మిషన్ ఎవరు ఇచ్చారు, ఇస్తే ఏ ప్రాతిపదికన ఇచ్చారు.ఆ మెటల్ కంపెనీలకే ఉపయోగ పడుతుందా లేక ప్రైవేటు కాంట్రాక్టర్ లకు చేరుతుందా అనేది మరిన్ని వివరాలతో సశేషం.ఏది ఏమైనా సీతారామ ప్రాజెక్టు లోతు గట్టిగానే ఉంది.ఇల్లు కట్టుకునే వారికి,ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి కుంటలు పూడ్చుకునే వారికి అనుమతులు ఇవ్వండి,ఎందుకంటే భూములు కోల్పోయి వాళ్లు చేసిన త్యాగమే ఈ రోజు ఇక్కడ సీతారామ ప్రాజెక్టు నిర్మాణం. కోట్ల రూపాయల ఖనిజ సంపదను అక్రమంగా దోచుకుంట్నా, అధికారులుగా వాటికి మేము సహకరిస్తాం అంటే కుదరదని పరిసర ప్రాంతాల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.కోట్ల రూపాయలు బ్యాంకుల కు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఘనులు,ఇక్కడ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని, ఖనిజ సంపదను కొల్లగొడుతున్న ఘనులు ఇద్దరూ సమానమే, అదైనా ఇదైనా ప్రజల సంపదే. ఇంకా దందాలు చాలా ఉన్నాయి. ఈవిషయంపై మైనింగ్ అధికారులు దృష్టి పెట్టి ఎంక్వైరీ వెయ్యాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.





# విద్యుదాఘాతంతో మహిళ మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామానికి చెందిన భూక్యా గౌరి(52) విద్యుదాఘాతంతో సంఘటనా స్థలంలోనే మరణించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజుపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కాంట్రాక్టు వర్కర్‌గా పనిచేస్తున్న భూక్యా గౌరి శనివారం ఉదయం పాఠశాల ఆవరణంలోని బోర్‌వెల్‌కు ఉన్న కరెంటుతీగలు తగిలి అక్కడికక్కడే మరణించింది. గౌరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుటుంబసభ్యులు మణుగూరు 100పడకల ఆస్పత్రికి తరలించారు.



– 100పడకల ఆస్పత్రి వద్ద గౌరి మృతదేహాన్ని సందర్శించిన సీపీఎం, సీఐటీయూ, తెలుగుదేశం, బీఆర్‌ఎస్ , కాంగ్రెస్ నేతలు కుటుంబసభ్యులను పరామర్శించారు. మధ్యాహ్నభోజన పథకం కార్యక్రమంలో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న గౌరి మృతి



పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే చనిపోయిందని నేతలు ఆరోపించారు. గౌరి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని, ప్రధానోపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.

## అధ్యాపకులు పెన్షన్ విద్రోహ దినోత్సవం



**నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారంపెన్షన్ విద్రోహ దినోత్సవం లో భాగంగా అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ. సిపిఎస్ రద్దుచేసి ప్రభుత్వం వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, కర్నాటి శ్రీనివాస్, సిహెచ్ వెంకన్న,నరేందర్, అంజయ్య, నరసింహ చారి, సునీత, ప్రసాద్,వీరు,వెన్నెల, అధ్యాపకేతర సిబ్బంది అన్వేష్, సుశాంత్,వెంకన్న, జాన్ ఆఫ్ ఖాన్, దుర్గయ్య, మహమూద బేగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివార

**నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త**

పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు, ఆయన నేరేడుచర్ల లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా83 వ రోజు శనివారం వివిధ వార్డులలో దోమల నివారణకు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో బాల్స్ వేసిన సందర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు, 8వ వార్డులోని రామాపురం కోట్లగడ్డ నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమ సంఘాలు విధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘాంసభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 23 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణం వాసవి క్లబ్, వాసవి వనితాక్లబ్ లెజెండ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో శనివారం 450 మందికి అమా వాస్య అన్నదానం నిర్వహించారు. ఎస్ఐ బండి మోహన్‌బాబు ప్రారంభించార పేదలకు అన్నదానం చేసే కార్యక్రమంతోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వాసవి క్లబ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు,వాసవి వనితాక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీష్,మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఊరె ఇందిర, ఊరె వెంకయ్య,ఉప్పల ంచు సతీష్,బూరుగు శ్రీనివాసరావు, వరగాని శ్రీనివాసరావు,మట్టపల్లి శ్రీమన్నారాయణ,పారేపల్లి సత్యనారాయణ, దోర్నాల దయాకర్,గెల్లి పురుషోత్తం,పెం డ్యాల నాని,దాసా నాగేశ్వరరావు,అత్తలూరి నర్సింహారావు, రాజేశ్వరి,స్థానికులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ మైదాన ఆవరణంలో చివరి టవర్ వద్ద ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. దుర్వాసన రావడంతో అటుగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి 50 నుంచి 60 సంవత్సరాలలోపు వయస్సు ఉంటుందని, మృతిచెంది వారం రోజు నుంచి 10 రోజుల వరకు అవుతుందని నిర్ధారణకు వచ్చారు. కాగా పంచాయతీ సిబ్బంది సహాయంతో కుళ్ళిన మృతదేహాన్ని పోస్టుమార్టం ఏరియా ఆసుపత్రి తరలించారు. అనంతరం మార్చురీలో భద్రపరిచారు. ఈ మేరకు పట్టణ ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సృజనాత్మకతను ప్రోత్సహించడమే నో బ్యాగ్ డే ప్రధాన లక్ష్యం

**కామేపల్లి, ఆగష్టు 23 ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాలుగో శనివారం సందర్భంగా నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని కామేపల్లి మండలం గోవింద్రాల బంజర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు స్పెల్ బి, పేపర్ల మీద బొమ్మలను గీయడం,బంకమట్టితో వివిధ రకాల బొమ్మలను తయారు చేయడం జరిగింది.వినూత్నం గా విద్యార్థిని విద్యార్థులను అందరినీ పాఠశాల ఉపాధ్యా య సిబ్బంది వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి వివిధ రకాల పంటల గురించి వివరిస్తూ అక్కడ పని చేసే రైతులకు పలు రకాల ప్రశ్నలను విద్యార్థిని విద్యార్థులు సంధించగా వాటికి రైతులు సమాధానాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యా యులు జంగం సత్యం,ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగా నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు సత్యం, వీరన్న,నాగేశ్వరరావు ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు నాగయ్య,రాములు, వేణు,లక్పతి,మోహన్ రావు, రాజేశ్వరి, పిడి ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు. కాగా నో బ్యాగ్ డే లో ఉత్సాహంగా పాల్గొన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులను సముదాయ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు సత్యం అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### అనుమానాస్పదంగా రైతు మృతి

**కూసుమంచి, ఆగస్టు 23 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో రైతు యడవల్లి వీరభద్రారెడ్డి(52) శనివారం అనుమానాస్పందంగా మృతిచెందినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. వివరాలు..పాలేరు గ్రామానికి చెందిన యడవల్లి వీరభద్రారెడ్డి శనివారం ఉదయం 8గంటల సమయంలో తన పొలంవద్ద మోటారు ఆన్ చేయడానికి వెళ్లి, ఎంతకీ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా బావిలోని ఫుట్ బాల్ దగ్గర విగతజీవిగా ఉన్నాడని పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని సందర్శించి, పోస్టుమార్టం నిమిత్తం దేహాన్ని ఆసుపత్రికి తరలించామని తెలిపారు. వీరభద్రారెడ్డి కుమారుడు యడవల్లి నిఖిల్ రెడ్డి తన తండ్రి విద్యుత్ షాక్ వల్లగాని, పాముకాటు వల్లగాని, మరే ఇతర కారణంతోనే చనిపోయి ఉంటాడో అని సమగ్రంగా దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## సురవరం సుధాకర్‌రెడ్డికి ఘన నివాళి



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నల్గొండపార్లమెంట్ మాజీ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ అశ్వారావుపేటమండల సమితి ఆద్వర్యంలో శనివారం పార్టీ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ సీపీఐవిస్తరణ కోసం సుధాకర్ రెడ్డి చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు. కొన్నిదశాబ్దాలుగా ఎన్నో ప్రజా ఉద్యమాలలో, భూ పోరాటాలలో పాలు పంచుకొని పేదప్రజల పక్షాన నిలబడి పనిచేశారని అన్నారు. సురవరంను స్ఫూర్తిగా తీసుకొనిభవిష్యత్తు తరాలు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నెనరామకృష్ణ, విజయ్‌కాంత్, చీపుర్ల సత్యవతి, రిజ్వానా, సయ్యద్ రజ్వీ,సూర్యకుమారి, రసూల్ బి, కణితి శ్రావణి, రాధ, షేక్ అబ్బాస్,చిన్నారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## టేకుల తండా పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎంఈఓ

**కామేపల్లి,ఆగష్టు 23 ప్రభాత వార్త:**

కామేపల్లి మండలం జిపిఎస్ టేకుల తండా పాఠశాలను ఎంఈఓ జీ. వెంకట్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రతి నెల నాలుగోవ శనివారం పాఠశాలలో నిర్వహిస్తు నో బ్యాగ్ డే కార్యక్రమం ను పరిశీలించారు.ఉపాధ్యాయులు,విద్యార్థులకు సూచనలు చేశారు.మధ్యాహ్న భోజనం మెనూ,వండిన ఆహార పదార్థాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి



భోజనం చేయడం జరిగింది.అనంతరం మధ్యాహ్న భోజనం పథకం అమలుపై ఉపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన వర్కర్ కు మెనూ సుచి శుభ్రత పాటించే పద్ధతులను గురించి కూడా సూచనలు చేశారు.బియ్యం స్టాకు,ఇష్యూ రిజిస్టర్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీ. వీరన్న,ఉపాధ్యాయులు రాజా నాయక్,కిషన్ నాయక్,సి ఆర్ పిలు మోహన్,సక్రాం,నవిత తదితరులు పాల్గొన్నారు

# గిరిజన మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

చర్ల, ప్రభాతవార్త :

స్వశక్తితో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకొని ఉపాధి పొందుతున్న గిరిజన మహిళలకు ఐటీడీఏ, ఐటీసీ ద్వారా చేయూత అందించి వారి పరిశ్రమలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం చర్ల మండలం సున్నం గుంపు గ్రామంలోని ముత్యాలమ్మ జాయింట్ లియబిలిటీ గిరిజన మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల తినుబండారాల పదార్థాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులలో దొరికే అటవీ ఉత్పత్తులను సేకరించి నిత్యవసరాలకు వాడుకొనడమే కాక సహజంగా దొరికే ఇప్పపువ్వుతో మంచి ఆరోగ్యానికి సంబంధించిన ఆహార పదార్థాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పొందుతున్నరని, ఇప్పపువ్వుతో మంచి సహజ గుణాలు కలిగిన డ్రై ఫ్రూట్స్ మిక్స్ చేసి



ఇప్పపువ్వు లడ్డులు, బర్ఫీ, చాక్లెట్లు మరియు ఔషధ గుణాలు కలిగిన వనమూలికలతో వివిధ రకాల కారంపొడి పచ్చళ్ళు తయారుచేసి అమ్మకాలు జరుపుకుంటున్నారని అన్నారు. వీరు తయారు చేసే ప్రతి తినుబండారాలు నాణ్యతగా ఉంటూ పిల్లలకు పెద్దలకు వారి అభిరుచికి తగ్గట్లు మంచి రుచికరంగా తయారు చేస్తున్నారని, ఈ మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వశక్తితో తయారు చేసుకొని జీవనోపాధి కల్పించుకుంటున్నారని అన్నారు. ఈ మహిళలు తయారు చేస్తున్న ఆహార పదార్థాల ప్రొడక్ట్ మరియు బ్రాండింగ్, ప్యాకింగ్ విషయంలో మహిళలకు చేయూత అందించడానికి ఐటిడిఏ మరియు ఐటిసి ద్వారా సపోర్ట్ చేయడానికి ఒక నాలుగు సంఘాలను గుర్తించామని వారు తయారు చేసే వస్తువులను పరిశీలించిన తర్వాత వారి చిన్న తరహా పరిశ్రమలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నామని అన్నారు. గ్రామాలలో నివసించే కుటుంబాలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు వీరు తయారు చేసే ప్రతి వస్తువు ఆరోగ్యానికి మరియు నాణ్యతగా రుచికి తగ్గట్లు ఉన్నందున అందరూ కొనుగోలు చేసి ఈ పరిశ్రమలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడానికి మీ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐ టి సి మేనేజర్ వంగల్ రావు, ప్యాకింగ్ మరియు డిజైనింగ్ కోఆర్డినేటర్ బేగ్, మహిళా సభ్యులు సమ్మక్క, మునెమ్మ, శ్రీదేవి, రమాదేవి, శిరీష, ఈశ్వరి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.






## సీతమ్మసాగర్ భూ నిర్వాసితులు ఉద్యమానికి సిద్ధం కావాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టుకు సంబంధించి రెండవ విడత భూ సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అయ్యిందని, ఇప్పటికైనా రైతాంగం మేల్కొని నష్టపరిహార రెట్టింపుకై ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని చర్ల, దుమ్ముగూడెం మండలాల భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు కొమురం దామోదర్‌రావు రైతాంగానికి శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. చర్ల మండలంలోని లింగాల గ్రామ రైతులు 7 ఎకరాల 28 గుంటల సేకరణకై, షెడ్యూల్ విడుదల చేశారని, ప్రభుత్వ ప్రభుత్వం ఎన్ని ధర్నాలు, రాస్తారోకోలు చేసినా, జిల్లా కలెక్టర్‌కు ఎన్ని ధరఖాస్తులు సమర్పించుకున్నా కనీసం కాస్తాయిన కనికరం లేకుండా నిర్దాక్షిణ్యంగా, ఏకపక్షంగా ఎకరానికి రూ.8లక్షలే నిర్ణయించి రైతుల బ్రతుకులపై దెబ్బకొట్టిందని, నూతన ఈ ప్రభుత్వం అయినా రైతుల మొర ఆలకించాలని, ఎకరానికి రూ.30లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

# యువకులు స్వచ్ఛందంగా రక్తదానంకు ముందుకు రావాలి

**-రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు చేయూతనివ్వాలి**

**-అకోజు సునీల్ కుమార్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో శనివారం రావులపల్లి బ్లడ్ డోనర్స్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య సలహాదారుడు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ .. సమాజంలో రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు చేయూతనివ్వడం కోసం, రక్తం అందక ఎందరో ఇబ్బందులు పడుతున్నారని ఆ ఇబ్బందులు గమనించి గత ఆరు సంవత్సరాల క్రితం ప్రజా నాయకుడు అమరజీవి రావులపల్లి నాగభూషణం పేరుతో రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ స్థాపించామని, నాటి నుండి నేటి వరకు



అనేకమంది రోగులకు పేదలకు అవసరమైన ప్రతిసారి రక్తాన్ని అందించామని, బ్లడ్ క్యాంపులు నిర్వహించామని, అదేవిధంగా గోదావరి వరదల సహాయం అందించామని అనేక స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా ముందుకు పోతున్న క్లబ్ ను ప్రజలందరి అభిమానాలతో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. కావున యువకులు, విద్యావంతులు రక్తదానంపై అవగాహన పెంచుకొని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తం అందించి రక్తదాతగా నిలవాలని కోరారు.

**-రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నూతన ఆర్గనైజర్‌గా నానిపల్లి ప్రమోద్**

సమావేశంలో రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నూతన ఆర్గనైజర్‌గా నానిపల్లి ప్రమోద్‌ను నియమించినట్లు ఆకోజు సునీల్ కుమార్ తెలియజేశారు. అనంతరం బ్లడ్ ఆర్గనైజర్ నానిపల్లి ప్రమోద్‌కు నూతన ఫోన్‌ను అందజేశారు. రక్తహీనతతో బాధపడుతున్న రక్తం అవసరం ఉండి అనుకున్న ప్రజలు రావులపల్లి బ్లడ్ డోనర్స్ క్లబ్ నెంబర్ 9100137630ను సంప్రదించాలని కోరారు.

## గోదావరి వరదల వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలంలో గోదావరి వరదలకు రైతు పొలాలు పూర్తిగా నష్టపోయిన పొలాలని శనివారం సిపిఎం బృందం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లుమాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన కుటుంబానికి ఎకరానికి రూ.50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తి పూత కాయ ఉంది అంటే అందుకోసం ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. త్వరలో సిపిఎం పార్టీ ప్రభుత్వానికి అధికారులకు కలెక్టర్‌కు, ఈ నష్టపోయిన రైతుల అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని అధికారులని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, గుంటక కృష్ణ,ఎస్కే అబిదా, కనకం వెంకటేశ్వర్లు, కొమర్రాజు సత్యనారాయణ, కమటం మరియమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన సొసైటీ డైరెక్టర్ పిసోడి వెంకటేష్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల కేంద్రంమైన లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు మానే రామకృష్ణల సమక్షంలో దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ పిసోడి వెంకటేష్ శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ నియోజకవర్గంలో ఈ ప్రభుత్వం వొచ్చి రెండేండ్లు కావొస్తున్న ఎటువంటి అభివృద్ధి కి నోచుకోలేదని, అభివృద్ధి జరగక పోగ అప్పుడు జరిగిన అభివృద్ధి విధ్వాంసమవుతున్న ఈ పాలకులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. రోడ్లు ధ్వంసమైనప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదని, ఈ నియోజక వర్గంలో ప్రధాన రహదారులు అన్ని ఇసుకలారీలు అధిక లోడుతో తిరగటం వలన ప్రధాన రహదారులు అన్ని ధ్వంసమై ప్రజా రవాణ అంత అతలాకుతలం అవొతున్నా చోద్యం చూస్తున్నారే గాని కనీసం మరమ్మత్తులు కూడా చేసే ఆలోచన చేయటం లేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్, కో.కన్వీనర్ కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, పార్టీ సొసైటీ డైరెక్టర్ లు కాలవ పుర్ణయ్య, బొల్లి వెంకట్రావు, పార్టీ సీనియర్ నాయకులు అపక వీర్రాజు, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, జిలకర గంగరాజు, సోడే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తించలేని కార్యాలయాన్ని గుర్తింపు నిచ్చిన ఎంఈఓ

బూర్గం పహాడ్ ,ఆగస్టు 24, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రం అనేది ఎక్కడుందో ఎన్నో సంవత్సరాల వరకు తెలిసేది కాదు. ఎవరో ఒకరి ద్వారా సమాచారం తెలుసుకొని ఆ కారా ర్యాలయాన్ని సందర్శించాల్సిన పరిస్థితులు ఉండేవి. గుర్తింపు లేని కార్యాలయానికి ప్రస్తుతం రంగులతో కాలం కల లాడుతూ గుర్తింపునిస్తూ తమ కార్యాలయాలకు కేటాయించిన రెండు గదుల కు మండల విద్యా వనరుల కేంద్రం అని గుర్తించేలా మండల విద్యాశాఖ అధికారి యదు సింహారాజు రంగులు వేయించారు. నేమ్ బోర్డు రాయించారు.దీంతో ఈ కార్యాలయానికి ఏ అవసరం నిమిత్తం వచ్చినా నేరుగా నేమ్ బోర్డు చదువుతూ కార్యాలయం లో వారి అవసరాలు తీర్చుకునేందుకు దోహద పడుతుంది. దీంతో ఎంఈఓ యదుసింహారాజు ను పలువురు ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు ఉపాధ్యాయులు, వంట కుక్ లు, తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.



## ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం సారపాక మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమా అంజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి రాములవారి సాక్షిగా ప్రభుత్వం ప్రకటన చేసే వరకు వివిధ రూపాల్లో ఉద్యమాలు చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో భాగంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ సదువులు చదివించాలని, ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, ఉద్యమకాండ పిల్లలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తోడేటి సత్యనారాయణ, పొడియం నరేంద్ర, సోమయ్య, పేరాల శ్రీనివాసరావు, భాగి వెంకట్రావు, నల్లమోతు సురేష్, దాసరి సాంబ, గుర్రాల సుదర్శన్, కొండగట్టు ప్రసాద్, కో.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అటవీ ప్రాంతాల్లో టూరిజం అడ్వెంచర్ ఆక్టివిటీ కోసం పరిశీలన

కొత్తగూడెం, ఆగస్టు 23 – ప్రభాతవార్త:






జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతం టూరిజం ప్రాంతాల్లో అడ్వెంజర్ ఆక్టివిటీ అనగా జీప్ లైన్, రోలర్ కోస్టర్స్, స్కై సైకిల్స్ తదితరులు డెవలప్మ్ చేయడం కోసం నెయిల్ ఇండియా అడ్వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు జిల్లాలో మణుగూరు రథం గుట్ట, ఇల్లెందు ఊర గుట్ట, కిన్నెరసాని ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. ఈ ఫారెస్టు ఏరియాల్లో ఉన్నటువంటి ప్రాంతాల్లో యూత్ కోసం, ప్రజల కోసం ఎటువంటి అడ్వెంచర్ ఆక్టివిటీ పలు అవసరం ఉన్నాయో గుర్తించి జిల్లా కలెక్టర్‌తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, పినపాక, పాల్వంచ, ఇల్లెందు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# న్యాయవాదులు అందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలి

## - ఐ.యల్.పి.ఏ. జిల్లా కన్వీనర్ గోపి కృష్ణ

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 23 – ప్రభాతవార్త:




బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ లో ఎన్రోల్ అయిన న్యాయవాదులు అందరికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని ఐ.యల్.పి.ఏ జిల్లా కార్యాలయంలో అడ్వకేట్ యర్రపాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన క్రియాశీలక సభ్యులు సమావేశంలో గోపి కృష్ణ మాట్లాడుతూ... న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న హెల్త్ కార్డులు 2019 తర్వాత ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేయడం లేదని, తద్వారా గత ఆరు సంవత్సరాలుగా కొత్తగా ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీస్కోని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయలని గోపి కృష్ణ డిమాండ్ చేశారు. ఇండియన్ లీగల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో న్యాయవాదుల అభివృద్ధి కోసం, అందరు న్యాయవాదులకు అన్ని రంగాల్లో సమాన హక్కులు రావడం కోసం పని చేస్తుందని తెలియ చేశారు. పూలే, అంబేద్కర్, ఆశయాలను ముందుకు తీసుకెళ్లెందుకు కృషి చేస్తున్న ఐ.యల్.పి.ఏ లో యువ న్యాయవాదులు చేరి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్టుల్లో ఈ వారం లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.యల్. పి.ఏ భాధ్యులు అడ్వకేట్స్ యర్రపాటి కృష్ణ, అంబటి రమేష్, డి.సామంత్, మహమ్మద్ సాదిక్ పాషా, యస్. భానుప్రియ,మారపాక రమేష్, కాకాటి నీలివేణి, నందిని, అంకుష్ పాష, ధరావత్ రాధ కృష్ణా, బేబి షామిలి పాల్గొన్నారు.

# సురవరంకు ఘన నివాళి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 23 – ప్రభాతవార్త:



సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతిచెందారు. సుధాకర్‌రెడ్డి మృతిపట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘననివాళులర్పించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో నాయకులు కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రాజకీయ, సామజిక జీవితమంతా ప్రజల సమస్యలకోసం, అసంఘటిత రంగ కార్మికులు,గిరిజనులు, సింగరేణి కార్మికులు, రైతుల హక్కులకోసం అంకితం చేశారని, సమాజంలో అసమానతలపై, దోపిడీ వ్యవస్థలపై అలుపెరగని పోరాటం సాగించారని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి అంచెలంచెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారని, తొమ్మిదేళ్లపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అయన వామపక్ష ఐక్యతకు కృషిచేశారని, దేశంలో ఆర్థిక అసమానత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పోరాటం సాగించారని కొనియాడారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సురవరం చట్ట సభలో ప్రజల వానిని బలంగా వినిపించి సమస్యల పరిస్కారంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. నిబద్దత, నిరాడంబర జీవనశైలికి సువరవం ప్రతిరూపమని, అయన పోరాట చరిత్ర నేటితరం యువతకు, వామపక్ష కార్యకర్తలకు స్పూర్తిదాయకంగా నిలుస్తుందని, అయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యాంర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ప్రక్రియలో అడక్వసి అమలులో భారీనష్టం జరుగుతోంది

## - టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 23 – ప్రభాతవార్త:



జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రమోషన్‌లో రిజర్వేషన్ ప్రక్రియలో అడక్వసి అమలులో అతిభారీ నష్టం జరుగుతోందని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఎదుట టీఎస్‌టీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎస్ఏ ఆల్ సబ్జెక్ట్స్, పీఎస్ హెచ్ఎం మొత్తం క్యాడర్ స్ట్రెంట్‌లో ఎల్‌బీ, గౌట్ మేనేజ్‌మెంట్ భద్రాద్రి జిల్లాలో మొత్తం మంజూరైన పోస్టులు 2039 అందులో అడక్వాసి నామ్స్ ప్రకారం ఎస్టీలకు 10 శాతం ప్రమోషన్లలో రిజర్వేషన్ వాటా ప్రకారం 203 పోస్టులు కేటాయించారన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లో అన్ని సబ్జెక్టుల క్యాడర్ స్ట్రెంత్‌కు చేరుకోవడమే కాకుండా 626 పోస్టులు అధనంగా పనిచేస్తున్నామని, ఈ భారీ నష్టం ఎప్పుడు పూడ్చాలి ఈ నష్టం ఒక భద్రాది కొత్తగూడెం జిల్లా కే కాదు.. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏజెన్సీ జిల్లాలు అన్నిటి పరిస్థితి ఇదే....అడక్వాసి వ్యతిరేక పోరాటంలో మనం పాల్గొనకపోతే మనం ఏ క్యాడర్ లో అయితే అపాయింట్ అయ్యామో అదే క్యాడర్లో రిటైర్ అవ్వాలి.. పోరాడకపోతే ఒక ప్రమోషన్ లోనే కాదు రేపు రిక్రూట్మెంట్ లో కూడా అమలు చేస్తామంటారు. సంఘాలే పోరాడాలి నాయకులే పోరాడాలి. సభ్యత్వం జనరల్ ఫండ్ రాసిచ్చాంగా.. అనే ఆలోచనలను ఇప్పుడైనా స్వస్తి పలకండి.. అందరూ కలిసి పోరాడితేనే సమస్య పరిష్కారం అవుతుంది. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల ఐక్యత మనం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి...

## - కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు

కొత్తగూడెం, ఆగస్టు 23 – ప్రభాతవార్త:



జిల్లాలోని చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్, శివ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

## - కొత్తగూడెం ఎస్ఈ గొట్టిముక్కుల మహేందర్

**కొత్తగూడెం, ఆగస్టు 23 – ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటూ, విద్యుత్ వినియోగదారులకు, ముఖ్యంగా రైతులకు విద్యుత్ పట్ల అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. అందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపడుతూ, చైతన్యం కల్పిస్తున్నామని వివరించారు. జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్ లోని డి.ఈ. టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించి విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతుల సమస్యలను విని వారి సమస్యలను పరిష్కరించడానికి "విద్యుత్ అధికారుల పొలంబాట" కార్యక్రమాన్నికూడా చేపడుతున్నామని ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు లూజ్ లైన్లు 1348 పునరుద్దరించామని, వంగిన పోల్ లు 1265. సరి చేశామని, మధ్య స్థంబాలు 1374 నెలకొల్పామని, ఎంతో మంచి సత్ఫలితాలు ఇస్తుందని చెప్పారు. లో లెవెల్ లైన్ క్రాసింగ్ 197, డబుల్ ఫీడింగ్ పాయింట్లను 717 మార్చమని చెప్పారు. తక్కువ ఎత్తులో ఉన్న డీటీఆర్ లైన్లను 316 ఎత్తు పెంచమని చెప్పారు. జన సామర్థం ప్రదేశాలలో భద్రత సూచనల బోర్డ్ లు ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటిని యుద్ధ ప్రాతిపదికన సరి చేస్తున్నమని చెప్పారు. నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన భద్రతా ప్రమాణాలను పెంచగలుగుతున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణను ఒక సంకల్పంగా తీసుకొని అన్ని చర్యలు తీసుకుంటూ జీరో ప్రమాదాల లక్షంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి

**పాల్వంచ టౌన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**

పాల్వంచలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పాల్వంచలో పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ ఎంపీడీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలను జరపకుండా ఓటమి భయముతో పెండింగ్ చేస్తూ వస్తూ ఉన్నది అన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయక గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉంది, దీని మూలంగా గ్రామాలలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉందన్నారు, ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో, మలేరియా, డెంగ్యూ,టైఫాయిడ్ వంటి వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితుల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించిందని,ఈ సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి



ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలనిఅన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఏర్పదిండినదని రేవంత్ రెడ్డి చెప్పుతు న్నటువంటి మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదని, మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాల్వంచ పట్టణ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల.రమేష్, జిల్లా నాయకులు వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పాలన...

**- ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలిన సీఎం రేవంత్**

**- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందే ..**

**- బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ ..**

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**

మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ పాలన నడుస్తుందని ప్రజాపాలన పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకు ఉందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చే విషయంలో నిర్లక్ష్య వైఖరి విడనాడి ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ వెళ్లే సెంటర్ నుండి బిజెపి ఆధ్వర్యంలో ప్రదర్శనగా బయలుదేరి మండల తాసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం తాసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జీవికే మనోహర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రైతుల సంక్షేమాన్ని సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారన్నారు. వ్యవసాయ పంటలకు యూరియాను సరిపడా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఏరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం బాధాకరమన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ... మైలారం రాగి గనులను పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. అంబ సత్రం భూములకు హోక్కు పత్రాలను కల్పించాలన్నారు. కారుకొండ, సీతారాంపురం సమీపంలో పెద్ద వాగుపై చెక్ డాం నిర్మించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించాలని కోరారు. రేగళ్ల



పరిధిలో గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఆర్లగండి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలన్నారు. కొత్తూరు రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతీ నెల రూ.2500, రూ. 500 కే గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని కోరారు. రైతులకు, కౌలు రైతులకూ ఎకరానికి రూ.15000, వ్యవసాయ కూలీలకు రూ.12000, వరి పంటకు రూ.500 బోనస్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలన్నారు. రూ.4000 నెల వారీ పెంచిన పెన్షన్లు ఇవ్వాలన్నారు. రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. సర్పంచుల కాలం ముగియడంతో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో పారిశుధ్యం దారుణంగా తయారైందని మండిపడ్డారు. ప్రతినెల పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పైడిపాటి రవీందర్. జల్లారపు శ్రీనివాసరావు. టౌన్ ప్రెసిడెంట్ సాగర్. రెడ్డి. జీవీకే శివ. బడిషా శివాజీ. నవీన్ కుమార్. కవిత. రమాదేవి. గౌరీ సంపత్. సాంబశివరావు. రాము. వెంకన్న. అరుణ. ధనలక్ష్మీ. కళావతి.బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు పలు అంశాలపై ప్రేరణ కలిగించిన మోటివేషనల్ స్పీకర్లు

**- ట్రైబల్ వెల్ఫేర్, కస్తూర్బా కళాశాలలో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమం**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



అన్నపురెడ్డిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం,కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థినుల కోసం ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినిలకు వేదిక ప్రసంగంలో కలిగే భయాందోళనలు అధిగమించి.ఆత్మవిశ్వాసంతో బహిరంగ ప్రసంగం చేయటం.గోల్ సెట్టింగ్.ప్రభావవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవడం.స్మార్ట్ లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం.మైండ్ మేనేజ్మెంట్, ఎమోషనల్ బ్యాలెన్సింగ్. సానుకూల ఆలోచనలతో ఒత్తిడిని నియంత్రించుకోవటం. విద్యార్థినిల జీవితాల్లో మానవ విలువలను కలిగి తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను గౌరవించడం. లెర్నింగ్ లైఫ్, ఎర్నింగ్ లైఫ్,సెల్ఫ్ డెవలప్మెంట్,ఇంప్రూవ్మెంట్ అంశాలపై స్పీకర్లు విద్యార్థులకు ప్రేరణ కలిగించి.వివేకానంద కర్మ సిద్ధాంతాన్ని వివరించారు.ప్రిన్సిపల్ చైతన్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థినులకు చాలా ఉపయోగపడుతుందన్నారు.మహాత్మ జ్యోతి బా పూలే కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కే బురాన్ మాట్లాడుతూ గురుకులం గొప్పతనాన్ని వివరించి. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి మోటివేషనల్ స్పీకర్లు సంపత్, డి సుధాకర్, డి రంజిత్, నవీన్, యు శ్రీరామ్,ఎ శ్రీనివాస్, జైపాల్, ప్రిన్సిపాల్ లు ఎన్ చైతన్య, శారద, బురాన్, విద్యాలయాల ఉపాధ్యాయునిలు, సిబ్బంది. తదితరులు ఉన్నారు.

## క్విజ్ కాంపిటీషన్లో ములకలపల్లి విద్యార్థినుల ప్రతిభ

**ములకలపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ బోర్డు జిల్లా స్థాయిలో హెచ్ఐవీ, ఎయిడ్స్, బ్లడ్ డొనేషన్ అంశాలపై కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్లో ములకలపల్లి కళాశాలకు చెందిన విద్యార్థినులు పడియార్ శృతి, తెల్లం నాగశృతి ప్రథమ బహుమతిని గెలుచుకుని ప్రతిభక కనబర్చారు. వీరిని జిల్లా డీఎంహెచ్వో జయలక్ష్మి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందించారు. శనివారం వీరికి కళాశాల ప్రిన్సిపాల్ కల్పన చేతులమీదుగా +ప్రశంసాపత్రం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అతహర్అలీ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులపట్ల చిత్తశుద్ధి లేదు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**




రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తు మీద చిత్తశుద్ధి లేదని, విద్యార్థుల హక్కులను ఈ రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగక్రిష్ణ ప్రభుత్వంపై మండిపడ్డారు. భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఎస్ఎఫ్ఐ భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాల్వంచలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద. నాగక్రిష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8,158 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా ఉచిత పథకాల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తోందని అన్నారు. ప్రభుత్వానికి అందాలపోటిల పేరుతో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి బడ్జెట్ ఉంటుంది గాని , దేశ భవిష్యత్ పౌరులు అయిన విద్యార్థులకు వచ్చే స్కాలర్షిప్ లను విడుదల చేయడానికి లేకపోవడం సిగ్గు చేటు అని వాపోయారు. స్కాలర్షిప్ లో విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. స్కాలర్షిప్ లు విడుదల కాలేదని సాకుతో విద్యార్థుల యొక్క సర్టిఫికెట్లను ప్రైవేటు విద్యాసంస్థలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. చదువుకునే గ్రామీణ విద్యార్థులు తమ చదువులను ముందుకు కొనసాగించుకోలేక మధ్యలోనే చదువును మానివేస్తున్నారు. రాష్ట్రంలోని పేదవిద్యార్థులు ఇంత ఇబ్బంది పడుతున్నా కూడా ప్రభుత్వానికి ఇసుమంతైన చలనం లేకుండా కుక్కతోక వంకర లాగా ప్రవర్తిస్తుంది. ప్రభుత్వం ఇలాగే విద్యార్థుల పట్ల వివక్ష చూపెడితే పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకులు సురేష్ , రాము , జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పులిపాటి ప్రసాద్ కాలేజీని సందర్శించిన డీఎంహెచ్వో

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**

జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఎస్. జయలక్ష్మీ కొత్తగూడెంలోని పుల్లిపాటి నర్సింగ్ కళాశాలకు సంబంధించి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో ఆ కళాశాలను శనివారం సందర్శించారు. ఆమె సందర్శన సందర్భంగా విద్య నాణ్యత, అధ్యాపకుల అర్హతలపై క్షుణ్ణంగా విచారణ నిర్వహించారు.ఈ సందర్శనలో డిప్యూటీ డెమో మొహమ్మద్ ఫైజ్మోహియుద్దీన్ పాల్గొన్నారు,నర్సింగ్ రంగంలో విద్యార్థులు సాధ్యమైనంత ఉత్తమ శిక్షణ పొందేలా చూసుకోవడానికి ఉన్నత విద్యా ప్రమాణాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను మరియు అర్హత కలిగిన అధ్యాపకుల అవసరాన్ని డాక్టర్ జయలక్ష్మీ చెప్పారు.ఈ సందర్శన నుండి వచ్చిన ఫలితాలను పరిష్కరించడానికి, కళాశాలలో ప్రమాణాలను పెంచడానికి తదుపరి చర్యలను చర్చించనున్నారు.



## ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన సెక్టోరియల్ ఆఫీసర్

**బోనకల్, ప్రభాతవార్త:**

మండల వనరుల కేంద్రం నందు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ రామకృష్ణ శనివారం సందర్శించారు. మండలంలో ఆధార్ లేని విద్యార్థులందరికీ వెంటనే ఆధార్ నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని తల్లి దండ్రులు వారి పిల్లల కొరకు వినియోగించుకోవాలని కోరారు.



వీరి వెంట మండల విద్యాధికారి దామాల పుల్లయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో యంఆర్సి సిబ్బంది, సిఆర్పి లు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతి

**చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 23:**

మండలంలో ఉన్న పలు సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో శనివారం తాసిల్దార్ కరుణాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంలో మండలంలో అనేక గ్రామాలలో అనేక రోడ్ల సమస్యలు ఉన్నాయని, పిహెచ్చసి కి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి, ఇందిరమ్మ ఇళ్లల్లు కేటాయించాలని తిమ్మినేని పాలెంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సైడ్ కాలువల పూడికలు తక్షణమే తీపించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు అంతేకాకుండా అనేక సమస్యల ప్రజలతో అల్లాడుతున్నారని సత్వరమే వాటిని పరిష్కరించాలని వారు పేర్కొన్నారు వినతిపత్రం అందజేసిన వారిలో ప్రబారి మందాడపు సుబ్బారావు ఆ పార్టీ మండల అధ్యక్షులు కొండ గోపి



ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ గోధ మంగయ్య అనగాని రామారావు చెన్నూరి నాగచారి సత్తెనపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సురవరంకు ఘన సిపిఐ నివాళి

**బోనకల్, ప్రభాతవార్త :**



కమ్యూనిస్టు దిగ్గజం, సిపిఐ జాతీయ నాయకులు, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ లు పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమాల నుంచి జాతీయ రాజకీయాల దాకా ఎదిగిన మచ్చలేని వ్యక్తి సురవరమని అన్నారు. 1988లో నల్గొండ పార్లమెంట్ స్థానం నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారని, అనంతరం ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గసభ్యునిగా ఎన్నికై పార్టీ అభివృద్ధికి ఏనలేని కృషి చేశారని అన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా వామపక్షాలు నిర్వహించిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కొంగర భాస్కరరావు, చిరునోముల శాఖ కార్యదర్శి గుంపుల జయరాజు, మహిళ నాయకురాలు తమ్మరపు దుర్గ. తమ్మారపు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహ నిర్వహకులకు అవగాహన సమావేశం

**బోనకల్, ప్రభాతవార్త :**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్. విగ్రహ నిర్వాహకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. శనివారం గణేష్ విగ్రహాల నిర్వహకులు, డి.జె సౌండ్ యజమానులకు, గ్రామ పెద్దలకు స్థానిక పోలీస్ స్టేషన్లో అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. మండపం నిర్వహించే నిర్వాహకులు ఆన్లైన్ అప్లికేషన్ పూర్తిచేసి, విద్యుత్ అధికారుల అనుమతి పత్రం, మైక్ పెర్మిషన్ అనుమతి పత్రం తో జత కలిపి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇవ్వాలని అన్నారు. మత



విద్వేషాలు రెచ్చగొట్టకుండా, ఇతరులను ఇబ్బందులు పెట్టకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేశారు.

## సెప్టెంబర్ 12న సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నాను జయప్రదం చేయండి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ కార్యదర్శి మాధవ్‌నాయక్**

**కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్‌కొత్తగూడెం ఎంసీ (మిలీనియం సిక్వార్టర్స్) కార్మికవాడలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్ - బీఎంఎస్) ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించబడింది.ఈ సభకు యూనియన్ సీనియర్ నాయకురాలు పుష్పకుమారి అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా యూనియన్ కార్యదర్శి పి.మాధవ నాయక్ పాల్గొని కార్మికుల సమస్యలపై విస్తృతంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి, కోల్ ఇండియా, నైవేలి సంస్థల పరిరక్షణకై దేశవ్యాప్తంగా జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు నాలుగు దశల్లో కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆ కార్యక్రమాల భాగంగానే ఈ బహిరంగ సభను ఏర్పాటు చేశామని తెలిపారు.సింగరేణి పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటంలో కార్మికులు ఐక్యంగా మద్దతు తెలుపుతూ, సెప్టెంబర్ 12న హెడ్ ఆఫీస్ ముందు జరగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మహాధర్నాకు బిఎమ్మెస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డిహాజరుకానున్నారని తెలిపారు.పార్లమెంటులో కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో వద్ద సింగరేణికి రావలసిన ..42,739 కోట్లు బకాయిలు ఉన్నాయని వెల్లడించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ బకాయిలను వసూలు చేయడంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కాబట్టి బిఎంఎస్ చేస్తున్న పోరాటానికి కార్మికులు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.సింగరేణిలో సమస్యలు



గుట్టలుగా పేరుకుపోయాయని, గత ఏడాది నుండి ట్రాన్స్‌ఫర్లు నిలిపివేయడం వల్ల కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు.హాస్పిటల్ ఉద్యోగులు, ఫార్మసిస్టులు, ఎక్స్‌రే టెక్నీషియన్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, క్లర్కులు, ట్రేడ్స్ మెన్లు, డిప్లొమా హోల్డర్లకు క్యాడర్ స్కీమ్ అమలు చేయడంలో వైఫల్యంపై ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు మెరుగైన క్యాడర్ స్కీమ్, సొంత ఇల్లు పథకం అమలు, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ వంటి అనేక సమస్యల పరిష్కారాన్ని దేశవ్యాప్తంగా బి ఎం ఎస్ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అన్ని సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 12న జరగబోయే మహాధర్నాను ప్రతి కార్మికుడు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రాం సింగ్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవీ కృష్ణారెడ్డి, జి. వెంకట రెడ్డి, అమీరిశెట్టి నాగేశ్వరరావు, ఎం. శ్రీనివాస్, కె. ప్రకాష్, ఠాగూర్, చంద్రశేఖర్, పద్మజ (స్టాఫ్ నర్స్), కాంట్రాక్ట్ వర్కర్స్ జనరల్ సెక్రటరీ ఇనుపనూరి నాగేశ్వరరావు, మెయిన్ హాస్పిటల్ ఫిట్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, పివికే పిట్ సెక్రటరీ ధారావత్ నాగేశ్వరరావు, మెయిన్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ రాజేష్, ఆటో వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ వడ్డీ కాసులు, గోపి కృష్ణ, సుధాకర్, ఎంసీ కాలనీ నివాసులు, మహిళా ఉద్యోగులు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు, క్లర్కులు, హెడ్ ఆఫీస్ పిఏలు, సూపరిండెంట్లు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలనులో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎంఈఓ దామాల**

**బోనకల్, ప్రభాతవార్త :**



సోషల్ వెల్ఫేర్ గురుకుల జూనియర్ కళాశాలల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంఈఓ దామాల పుల్లయ్య సూచించారు. స్థానిక సాంఘిక సంక్షేమ జూనియర్ బాలికల కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందాల్సిన వాటి గురించి ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గురుకుల పాఠశాలలో జ్వరాలు తీవ్రత ఎక్కువగా ఉందన్న సమస్య తన దృష్టికి వచ్చినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు అస్వస్థతకు లోయైన వెంటనే సిబ్బంది స్పందించి తగు వైద్య సేవలు అందించేలా చూడాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఉత్తమ ఫలితాల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.



## ఎర్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీలో ప్రవేశాలకు ఆహ్వానం

**కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగా స్థాపించబడిన డాక్టర్ మన్‌మోహన్ ఎర్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ తెలంగాణలో క్రింద పేర్కొన్న కోర్సులు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. బీఎస్సీ జియోలాజి, బీఎస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవని తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ లేదా వొకేషనల్ గ్రూపులు (బ్రిడ్జ్ కోర్స్‌తో) ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బీఎస్సీ జీఈవో, బీఎస్సీ ఈఎన్వీ ఎస్సీ చదువుతో మంచి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి. భారతదేశంలోనే మొదటిసారి స్థాపించబడిన భూగర్భ శాస్త్ర విశ్వవిద్యాలయం అని, నిపుణులైన అధ్యాపకులు, విశ్వవిద్యాలయ తరగతి గదులు, అత్యాధునిక సౌకర్యాలతో ల్యాబ్‌లు, అత్యాధునిక గ్రంథాలయం, ఇండస్ట్రియల్ విజిట్స్, శిక్షణా కార్యక్రమాలు, హాస్టల్ సౌకర్యం కలదు. స్పాట్ అడ్మిషన్స్ జరుగుచున్నవి త్వరపడండి, మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన నంబర్లు:8500378531, 9985137137...

# దేవయ్య గుంపులో విచ్చలవిడిగా నాటు సారా

**- సారా తయారీ బట్టీలను ధ్వంసం చేసిన గ్రామస్తులు**

**- అభినందించిన మహిళలు**

**- నిద్రవస్థలో ఎక్సైజ్ శాఖ అధికారులు**

**బూర్గంపహాడ్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** బూర్గం పహాడ్ మండలంలోని కృష్ణసాగర్ గ్రామం దేవయ్య గుంపుతో పాటు అంజనాపురం, బూర్గంపహాడ్, గాంధీనగర్ వంటి పలు గ్రామాల్లో నాటు సార ఏరులై పారుతోంది. ఈ నాటు సారా తయారు చేస్తూ ఎన్నో జీవితాలను నాశనం చేస్తున్నారు. శనివారం కృష్ణసాగర్ గ్రామానికి చెందిన కొందరు సారా తయారీ బట్టీలను ధ్వంసం చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కృష్ణసాగర్ గ్రామ పంచాయితీ దేవయ్య గుంపులో నాటు సారా విచ్చలవిడిగా తయారు చేస్తున్నారు. కానీ అధికారులు సమాచారం అందించినప్పటికీ పట్టించుకోకవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. దేవయ్య గుంపులో నాటుసారా తయారు చేస్తూ గ్రామంలోనికి తీసుకొచ్చి అమ్ముతున్నారన్నారు. ఈ నాటుసారా వలన అనేకులు బానిస అవుతూ అనారోగ్యానికి పాలవుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, అతి చిన్న వయసులోనే బానిసలై వారి కుటుంబాల్లో అశాంతిని మిగిలిస్తున్నారని వాపోయారు. చదువుకునే యువత నాటు సారాను సేవించి రహదారులకు అడ్డుగా ఉండి, అటుగా వచ్చే వారికి ఇబ్బందిగా వ్యవహరిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో విచ్చలవిడిగా నాటుసారాకు యువత, పెద్దలు బానిసకు గురై వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని, కుటుంబాల్లో గొడవలు కారణమవుతూ కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి దేవా గుంపులో నాటుసారా తయారు విధానాన్ని నిర్మూలించాలని తగు చర్యలు తీసుకోవాలని కృష్ణసాగర్ గ్రామంపై దృష్టి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.



### మండల వ్యాప్తంగా విచ్చల విడిగా నాటుసారా..

బూర్గంపాడు మండల వ్యాప్తంగా నాటు సారా ఎరులై పారుతోంది. నాటు సారా ఎరులై పారినా, పలువురు నాటు సారా తాగి మృతి చెందినా, ఎక్సైజ్ శాఖ అధికారులకు నాటు సారాపై సమాచారం అందించినా కనీసం పట్టించుకోకపోవడం వారి వృత్తి ధర్మాన్ని పక్కన పెట్టుదుతున్నారని పలువురు మండ పడుతున్నారు. అరికట్టాల్సిన అధికారులే లంచాలను తీసుకుంటు విచ్చల విడిగా సారా తయారీకి పర్మిషన్స్ ఇచ్చారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కనీసం సమాచారం ఇస్తే ఎటువంటి స్పందించరు ప్రజల పన్నులతో జీతాలను తీసుకునే అధికారులు ఆ ప్రజలకు సమస్య వస్తే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. బూర్గంపాడు మండలంలో ఎరులై పారుతొన్న నాటు సారాపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, ఎక్సైజ్ శాఖలో చలనం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సారాతో బ్రతుకు చింద్రమైన కుటుంబాలు కన్నీటితో వేడుకుంటున్నారు.

# ఆకాస అందాలు చూడతరమా



**కరకగూడెం, ప్రభాతవార్త:** చిరు జల్లులు కురుస్తున్న వేళ కరకగూడెం మండలంలో ఆకాశం కాన్వాసయింది. మబ్బుల ఉరుకులతో సాయంత్రం కాకముందే చీకట్లు అలుముకున్నాయి. సాయంకాలాన గగనతలం ఎర్రని మందారంలా కనిపించింది. అంతలోనే నింగి సిగలో చంద్రవంక మెరిసింది. అల్లంత దూరంలో ఎర్రని మబ్బులు పచ్చని చెట్లను స్పర్శించే దృశ్యాలను ప్రభాతవార్త క్లిక్ మనిపించింది.

# మాజీ ఏఐటీయూసీ నేత నామా మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :**



మణుగూరు మండల పరిధిలోని లంకమల్లారం గ్రామవాసి అయిన ఏఐటీయూసీ మాజీ సీనియర్ నేత, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి నామా వెంకటేశ్వరరావు శనివారం మృతిచెందారు. గతేడాది ఖమ్మంలో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న ఆయన సుదీర్ఘకాలంగా అపస్మారక స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో ఆయన మృతిచెందారు. నామా మృతిపట్ల వివిధ రాజకీయపార్టీలు, కార్మికసంఘాలు, పట్టణ ప్రముఖులు ఆయనకు సంతాపం తెలిపారు.

# పల్లె నిద్రలో పాల్గొన్న బిజేపి నాయకులు

**తల్లాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త:** పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా బిజేపి జిల్లా నాయకులు ఈవి రమేష్ కలకొడిమ, బస్వాపురం గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో సమస్యలు పేరుకుపోయాయని, ప్రధానంగా శానిటేషన్ కార్యక్రమాలు, కాలువల్లో పూడిక పనులు చేయకపోవడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి అధ్యక్షులు చల్లా నాగులు, ఆవతి వెంకట రామారావు, సాయి చంద్, నరేష్, పెరిక కిరణ్, వై. శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ**

**- బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు**

**- బ్యాగ్ లెస్ డేలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన విద్యార్థులు**



**ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 23, ప్రభాతవార్త :** పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యాంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరీస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పీఈటి ఆదర్శ్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## నగర పరిశుభ్రత లక్ష్యంగా పని చేయాలి

### - మున్సిపల్ ఎస్ఐలకు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ దిశా నిర్దేశం



**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 23 ప్రభాతవార్త:**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో శుభ్రత, పారిశుధ్య ప్రమాణాల మెరుగుదల కోసం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో పలు కీలక సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన జీవీపి పరిధిలో 100 డోర్ టు డోర్ చెత్త సేకరణ చేపట్టాలి. డివిజన్ల పరిధిలోని పొదలు పూర్తిగా తొలగించాలి. ఖాళీ ప్రదేశాల శుభ్రత చేసి, వివరాలను డివిజన్ వారీగా రిజిస్టర్లో నమోదు చేయాలి. తెలిపారు. డ్రెయిన్ల శుభ్రత చేసి, వాటి వివరాలను డివిజన్ వారీగా నమోదు చేయాలి. ఆటో వాహనాల మరమ్మతులు సమయానికి రిపేర్ చేయించాలి. ట్రాక్టర్ మరమ్మతులు తక్షణమే నిర్వహించాలి. . డ్రెయిన్ల డీసిల్టింగ్ పనులు చేయాలి సూచించారు. శానిటేషన్ జవాన్ల సమస్యలను తెలియజేయాలి. చెత్తను వర్గీకరణ లేకుండా డంప్ చేయకుండా చూడాలి. పెద్ద పరిమాణ ప్లాస్టిక్ వస్తువులను చెత్తలో కలపకుండా చర్యలు తీసుకోవాలి. డీఆర్‌సీసీ షెడ్లను పర్యవేక్షించాలన్నారు. కాంపోస్ట్ తయారీ పనులు వేగవంతం చేయాలి. సీఅండ్‌డీ వ్యర్థాల నిర్వహణపై చర్యలు చేపట్టాలి. లాగ్‌బుక్‌లు సక్రమంగా నిర్వహించాలి అన్నారు ప్రధానంగా ట్రాక్టర్/ఆటో రోజువారీ కలెక్షన్ రూట్ మ్యాప్స్ ఇయిన్ డీసిల్టింగ్ వివరాలుఫాగింగ్/టెమీఫాస్ పనుల వివరాలుఖాళీ ప్రదేశాల నోటీసులు/ట్రేడ్ లైసెన్స్ వివరాలు తెలియపరచాలన్నారు. పబ్లిక్ టాయిలెట్ల పర్యవేక్షణపై దృష్టి పెట్టాలి. రోజువారీ పర్యవేక్షణ నివేదికలు (సింగిల్‌యూస్ ప్లాస్టిక్ జరిమానా నివేదికలు) సమర్పించాలి. ఉదయం 6:00 గంటలలోపు రోజువారీ హాజరు నివేదిక ఇవ్వాలి. ఆటో/ట్రాక్టర్ల ద్వారా రోజుకు కనీసం రెండు ట్రిప్పులు తప్పనిసరిగా నిర్వహించాలి. శానిటేషన్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి. ఈ సూచనల ద్వారా శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య ప్రమాణాలపై దృష్టి సారించాలని అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ ఎస్ఐలకు ఆదేశించారు.

## శ్రావణ అమావాస్య సందర్భంగా గో దాణా వితరణ

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త:**



శ్రీ స్తంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో శనివారం శ్రావణమాస బహుళ అమావాస్య (శనివారం తో కూడిన విశేషమైన, ప్రత్యేకత కలిగిన శ్రావణమాసం చివరి రోజు) తిథి సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, గ్రెయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన రూ.62,000=00 విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల మరియు శ్రీ లక్ష్మీ రంగనాథ గోశాలల వారికీ బెల్లం, పచ్చిగడ్డి కట్టలు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, కూరగాయలు, ఆకుకూరలు, వండ్లు తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాధ్యులకు దాతల పక్షాన వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహా రావు, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, సుంకర యెల్లారావు, పులిపాటి సంపత్, పెనుగొండ సాయికుమార్, వంగవీటి నవీన్, చల్లా రమేష్, వంగవేటి శ్రీనివాసరావు, మోతుకూరి భద్రయ్య, వేముల కృష్ణారావు, మిట్టపల్లి ప్రభాకర్ రావు, కారంశెట్టి నాగేశ్వర రావు, ఇద్దెగాని నాగేశ్వరావు, తదితరులతో పాటు గోశాల బాధ్యులు కేసా హనుమంతరావు, చైన్ సింగ్ రాజపురోహిత్, శ్రీ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు, దాతలందరకు, గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీస్వామి వారి మరియు ముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశీస్సులు అందించినారు.

## చిట్టి చేతులు - గట్టి సంకల్పం

### - స్మార్ట్ కిడ్జ్‌లో ఆకట్టుకున్న ఎకో ఫ్రెండ్లీ గణనాథుల తయారీ
### - మట్టి గణపయ్యలను తయారు చేసిన చిట్టి చేతులు
### - చైతన్య పరిచిన ఎకో ఫ్రెండ్లీ అవగాహన ర్యాలీ




**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 23, ప్రభాతవార్త :**



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు తమ చిట్టి చేతులతో ఎకో ఫ్రెండ్లీ గణనాధులను తయారు చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ఎకో ఫ్రెండ్లీ గణపయ్యాలనే పూజించాలని తెలియజేస్తూ చిన్నారులు ఉత్సాహంగా ఎకో ఫ్రెండ్లీ గణపతులను తయారు చేశారు. వివిధ రూపాలలో వినాయక ప్రతిమలను అందంగా రూపొందించారు. మట్టి గణపయ్యలను శోభాయమానంగా తీర్చిదిద్దారు. పలు రకాల కూరగాయలతో, పండ్లతో ,పూలతో ,దినుసులతో, బియ్యం, బిస్కెట్స్ , ఇడ్లీ, ఆకులు వలు రకాల ఆకృతులలో గణనాధులకు రూపం ఇచ్చారు. అనంతరం చిన్నారులు రూపొందించిన ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలతో నగరంలోని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి గణపయ్యలనే పూజించాలని, పర్యావరణాన్ని రక్షించాలని, రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలను పూజించకుండా పర్యావరణానికి రక్షణ కల్పించాలని కోరుతూ జరిపిన ర్యాలీ అందరిని విశేషంగా ఆకట్టుకుని, చైతన్యపరిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, భక్తులందరూ మట్టి వినాయకులతోనే గణేష్ వేడుకలను, పూజా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పర్యావరణాన్ని, చెరువులను, నీటి వనరులను కాలుష్యరహితంగా ఉంచడానికి ఎకో ఫ్రెండ్లీ గణపయ్యలకే పూజలు జరపాలని తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా తమ పాఠశాలలో కాలుష్యరహిత పర్యావరణ రక్షణ కోసం ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులతోనే మట్టి గణపయ్యలు తయారు చేయడం జరిగిందని తెలిపారు గణేష్ వేడుకలను పర్యావరణహితంగా, ఆధ్యాత్మికంగా, కాలుష్య రహితంగా ప్రజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 23, ప్రభాతవార్త :**




ఖమ్మం నగరంలోని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ 2025 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 25 ఆగస్టు న ప్రారంభం కానున్న వెబ్ ఆప్షన్స్ లో తమ కళాశాల కోడ్ ఖికేయూ కేహెచ్ ఎస్ఎఫ్‌ఖి ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని సీటు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 94406 52571, 99122 63863, 9391432797 నంబర్లను సంప్రదించాలన్నారు.

## డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్‌ల సరఫరా కొరకు టెండర్లు ఆహ్వానం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి



**ఖమ్మం, ఆగస్టు 23, ప్రభాతవార్త :**

5 డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ ల సరఫరా చేయడానికి టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీల్డ్ కవర్ టెండర్లను ఆఫ్ లైన్ పద్ధతిన ఆగస్టు 27 మధ్యాహ్నం 3.00 గంటల్లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో అందజేయాలని, 27 లోగా దాఖలైన టెండర్ లను ఆగస్టు 28 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఫైనల్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సంకల్ప బలమే విజయాలకు నాంది

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 23, ప్రభాతవార్త:**



జె.యన్.టి.యు విడుదల చేసిన ద్వితీయ సంవత్సర ఫలితాలలో ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు అద్భుత ఫలితాలను అందించటంతో కళాశాలలో పండుగ వాతావరణం సంతరించుకుంది. కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంకల్ప బలంతో సకల సౌకర్యాలను కల్పించి విద్యార్థినులను తీర్చిదిద్దుతున్న ఫలితమే ఈ ఫలితాలని జె.యన్.టి.యు పరిధిలోని కళాశాలల్లోనే అత్యుత్తమ ఫలితాలను ప్రియదర్శిని సాధించటం గర్వకారణమన్నారు. ఈ ఫలితాలు మరింత బాధ్యతగా ముందుకు వెళ్ళటానికి ప్రేరణగా ఉన్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ అధ్యాపక బృందం కృషి, యాజమాన్యం నిరంతర ప్రేరణ వల్లనే అత్యుత్తమ ఫలితాలను సాధించామన్నారు. అకడమిక్ డైరక్టర్ అట్లూరి. వెంకటరమణ మాట్లాడుతూ విజయం సాధించాలన్న పట్టుదల, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలనే దృక్పథంతో ముందుకు సాగాలనే విషయం విద్యార్థినులకు ఈ ఫలితాలు తెలుపుతున్నాయి. ఫలితాలలో యం. భార్గవి 9.2, ఎ. శ్రీజ 9, యం. సాయి ప్రవీణ 8.85, టి. నందిని 8.65, వి. దక్షిత 8.65, జి. రంజిత 8.65, కె. మైత్రి 8.65, కె. తేజస్విని 8.65 జి.పి.ఎ సాధించారు. 8 జి.పి.ఎ సాధించినవారు ముప్పై మంది ఉండటం గమనార్హం. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వశక్తితో స్థిరపడుతున్న మహిళలు

**- అభినందించిన ఐటీడీఏ అధికారి డేవిడ్ రాజ్**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 23:

గిరిజన మహిళలు స్వశక్తితో చిన్న తరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించు కోవడమే కాక,పది మందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, వారు తయారు చేస్తున్న కందిపప్పు బ్రాండింగ్ మరియు డిజైనింగ్ చేసి మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించి ఆర్థికంగా లాభాల బాటలో నడిచే విధంగా కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.శనివారం నాడు అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో నెలకొల్పిన సమ్మక్క సారక్క మహిళ కందిపప్పు ఉత్పత్తి కేంద్రమును యూనిట్ ను ఐటీడీఏ పీవో బి రాహుల్ ఆదేశాల మేరకు ఐటీడీఏ జిసీసీ సంస్థ అధికారులు సందర్శించి మహిళలు తయారు చేస్తున్న కందిపప్పును పరిశీలించారు. కందిపప్పు ఉత్పత్తి కేంద్రం యొక్క వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన మహిళలు 05 గురు 13.37 లక్షల సబ్సిడీతో 22.29 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన కందిపప్పు ఉత్పత్తి కేంద్రం యూనిట్ ను గిరిజన మహిళలు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. వారు తయారు చేస్తున్న కందిపప్పును పాలిష్ లేకుండా మరియు పాలిష్ తో ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి మరియు ప్రజలు ఆకర్షించే విధంగా ప్యాకింగ్ మరియు డిజైనింగ్ బ్రాండింగ్ రూపొందించి



మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా ఐటీసీ వారి సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.గిరిజన మహిళలు తయారుచేసిన కందిపప్పును చక్కటి డిజైనింగ్ ప్యాకింగ్ బ్రాండింగ్ సౌకర్యం మహిళల సహకారంతో మరియు ఐటీసీ వారి చేయూతతో చక్కటి డిజైనింగ్ తో రూపొందిస్తామని, మహిళలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. ప్రజల యొక్క డిమాండ్ ను బట్టి పాలిష్ లేక అని పాలిష్ లేకుండా కందిపప్పును మీ గ్రామంలోని పక్క మండలాలలోని గ్రామాలలోని కిరాణా షాప్ లు, సంతలు మరియు ఇంటింటికి తిరిగి అమ్మకాలు జరుపుకోవాలని, ముడి సరుకులు నాణ్యతతో కూడినవి కొనుగోలు చేసి, స్వచ్ఛమైన కందిపప్పును అమ్మకాలు జరిపి పరిశ్రమలు లాభాల బాటలో నడిపించుకునే విధంగా మహిళలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ సంస్థ మేనేజర్ చెంగల్ రావు, డిజైనింగ్ ప్యాకింగ్ కోఆర్డినేటర్ బేగ్, రామ్ కుమార్ యూనిట్ మహిళలు ఇర్పా సావిత్రి, స్వప్న, జ్యోతి, సుహాసిని, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.




# సురవరం మృతి పార్టీకి తీరని లోటు

**- సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 23:



భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి,మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని,సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్,కార్యవర్గ సభ్యులు అన్నారు.సురవరం మృతికి సంతాపంగా అశ్వాపురం మండలంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని ,ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. సిపిఐ పార్టీ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, అక్కెనపల్లి నాగేంద్రబాబు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిబోయిన వెంకన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు, కొండవర్తి ప్రసాద్, కొత్తపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వార్త ఎఫెక్ట్

**- అండర్ టన్నెల్స్‌లో షిల్ట్ ఎత్తివేత**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 23 :

ఆగస్టు 14 వ తారీఖు న సీతారామ లోగుట్టు కథనంగా అండర్ టన్నెల్స్ లో షిల్ట్ ,రైతుల నష్టాలు,కష్టాలు ప్రతిపాదికన వార్త ను ప్రచురించిన విషయం విదితమే.ఈ మేరకు సీతారామ ప్రాజెక్టు అధికారులు అండర్ టన్నెల్స్ నిర్మించిన గుత్తేదారు తో సంప్రదింపులు జరిపి మట్టి రాయి తో పూడిపోయిన అండర్ టన్నెల్స్ లోని షిల్ట్ ను తీసివేస్తున్నారు.సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టం జరుగకుండా సమస్యను పరిష్కరించేలా చేసిన



ప్రభాతవార్తను రైతులు ప్రశంసించారు.

# ఇంటర్ విద్యార్థికి ఆర్థిక సహాయం

**- విద్యార్థికి అండగా శ్రీవిద్య జూనియర్ కళాశాల యాజమాన్యం**

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 23:

చదువులో ప్రతిభదాదుతూ ఇటీవలే తండ్రిని కోల్పోయిన విద్యార్థికి శ్రీవిద్య జూనియర్ కళాశాల యాజమాన్యం మానవత్వం చాటుతూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాచకొండ సిద్ధార్థ అనే విద్యార్థి తమ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఇటీవల తండ్రి సాంబయ్య ను కోల్పోయాడు.ఆర్థిక పరిస్థితులు బాగాలేదన్న విషయం గమనించిన శ్రీవిద్య కరస్పాండెంట్ నిరోషా రెడ్డి 20వేల రూపాయల ఆర్థిక సహాయం,50 కేజీల బియ్యంను ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల



కళాశాలలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి ప్రసాద్ రెడ్డి, సిబ్బంది బాలకృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో ఎదగాలి

**- చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు దూరంగా ఉండండి**

**- అశ్వాపురం ఏఎస్ఐ రామచంద్రారెడ్డి**

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 23:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గొందిగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అశ్వాపురం పోలీసులు అవగాహన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. డ్రగ్స్, ర్యాగింగ్ , గంజాయి, బ్యాడ్ టచ్,గుడ్ టచ్, సైబర్ నేరాలు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి ఏఎస్ఐ రామచంద్ర రెడ్డి అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఎక్కడైనా పాఠశాల సమీపాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ యోగితవాణి, గొంది గూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోడిగ రామారావు,సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది కోటి, మహేష్ టిఎస్పిఎస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# లేబర్‌కోడ్‌లు అమలుచేస్తే కార్మికులకు తీవ్రనష్టం

**- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :

కేంద్రప్రభుత్వం 4లేబర్‌కోడ్‌లను అమలుచేస్తే కాంట్రాక్టు కార్మికులు, అసంఘటితరంగ కార్మికులకు తీవ్రనష్టం జరుగుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే.రమేష్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులో సీఐటీయూ జిల్లా మహసభల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అక్టోబర్ 25, 26 తేదీల్లో సీఐటీయూ జిల్లా మహిసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రజలమధ్య వైషమ్యాలను సృష్టిస్తుందని, కార్మికులందరిని బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీనివాసరావు,




బ్రహ్మచారి, నెల్లూరు నాగేశ్వరరావు, హేమలత, శ్యామల, సారిక, శ్రీను, నాగేశ్వరరావు, యశోద, రమణ, మంగతాయి, నైనారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రథంగుట్ట పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**- మండలంలో పర్యటించిన నైల్ ఇండియా**

**అడ్వెంచర్ ప్రతినిధులు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :





మణుగూరులోని రథంగుట్టను శనివారం నైల్ ఇండియా అడ్వెంచర్ ప్రతినిధులు శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా వారు ప్రత్యేకంగా మణుగూరు రథంగుట్ట వద్ద జిప్‌లైన్, జిప్‌బైక్, గ్లాస్‌బ్రిడ్జి, రాకెట్ ఇంజెక్షన్ వంటివి ఏర్పాటుతో పాటు కొత్తగా 20కాటేజీలు నిర్మించేందుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఇల్లందు మండలంలో ఊరగుట్ట, పాల్వంచలో కిన్నెరసాని, మణుగూరులో రథంగుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నట్లు ఇందులో భాగంగా రథంగుట్టను సందర్శించి పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఏ.నరేష్, ఎఫ్ఆర్వో ఉపేంద్ర, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురవరంకి ఘన నివాళులర్పించిన సిపిఐ

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 24, ప్రభాతవార్త :**

మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి ఇల్లందు సిపిఐ నాయకులు నివాళులర్పించారు ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని విఠల్ రావు భవనంలో ఏర్పాటుచేసిన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,బంధం నాగయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా మొదలైన ఆయన ప్రస్థానం నల్గొండ లోక్ సభ అభ్యర్థిగా 1988,2004 పోటీ చేసి గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా వామపక్షాలు నిర్వహించిన పోరాటంలో కీలక పాత్ర పోషించారు. 2012లో పాట్నాలో జరిగిన జాతీయ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడు దఫాలుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తెలుగు నేతగా ఉన్నారు. సురవరం




సుధాకర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించారన్నారు. తన జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన మహానుభావుడు అన్నాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు గుగులోత్ కృష్ణ, సిపిఐ నాయకులు మోజెస్, బుల్లి కొమరయ్య, మంచాల వెంకటేశ్వర్లు, తాండ్ర లక్ష్మీనారాయణ,వడ్ల శీను, ఎస్కే వలి, ఆలం రాఘవేంద్రరావు, ఆంజనేయులు గౌడ్, రాందాస్, సాంబమూర్తి, యాదగిరి, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా సాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

- ఉత్సాహంగా పాల్గొంటున్న జట్లు
- మౌలిక వసతులు కల్పించిన నిర్వాహకులు
- ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న క్రీడాకారుల ఆట తీరు..

**కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**






ఎప్పుడు టీవీల ముందు కూర్చొని ఆసక్తికరంగా తిలకించే క్రికెట్ టోర్నమెంట్, 20-20 మ్యాచ్‌లకు ఏ మాత్రం తీసిపోని విధంగా క్రీడాభిమానులు, ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. రామవరం సాధన గ్రౌండ్‌లో ఈ నెల 21వ తేదీన నుంచి జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ హోరాహోరీగా కొనసాగుతోంది. కొత్తగూడెం అంబేద్కర్ ఐటీఐ కరస్పాండెంట్ వెలన్ కుమార్ ఆధ్వర్యంలో తన తండ్రి అయిన దొరయ్ స్వామి మెమోరియల్ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 21వ తేదీ నుంచి అట్టహాసంగా ప్రారంభించారు. ఇందుకు తగిన అన్ని ఏర్పాట్లు చేశారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు., రిజిస్ట్రేషన్ చేసుకున్న టీములలో డ్రా నిర్వహించి పాల్గొనే జట్లను ఎంపికలను సీఐ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ సాయంత్రం 6 గంటల్లోపు తమ జట్టు వివరాలతో పాటు రూ.1500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్న జట్లు మాత్రమే ఈ పోటీలో తలపడుతున్నాయి. ప్రతీ రోజు నాలుగు మ్యాచ్‌లు మాత్రమే జరుగుతాయని, ఎవిన్నర్స్ జట్టుకు రూ.25 వేలు నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్స్ జట్టుకు రూ.15 వేలతో పాటు ట్రోఫీ, మూడవ బహుమతి ట్రోఫీ ఉంటుందని చెప్పారు. ఈ పోటీలను నిర్వాహకులు వెలన్‌కుమార్‌తో పాటు ఆర్గనైజర్ అప్పన్న, నరేష్, అశోక్‌లు పర్యవేక్షించారు. డిస్ట్రిక్ట్ కోచ్ సన్నీ సోబర్స్, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ కృష్ణలు సారథ్యం వహిస్తున్నారు.

# కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్ లో ఐఎన్టీయూసీ సమావేశం...

**రుద్రంపూర్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్‌లో శనివారం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగుల పలు సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు.136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా 5000 ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఐఎన్టీయూసీ యూనియన్ కృషినీ గుర్తించి యూనియన్ కు మద్దతుగా ఉండాలని కోరారు. ఏరియాలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు , ఏ.జీ.ఎం రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు.భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పలు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొడిగ రాజేశ్వర్ రావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు గౌస్, సీతారామరాజు, ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్, ఆర్. సి.హెచ్.పి పిట్ సెక్రటరీ శంకర్ బాబు, సిహెచ్.కుమార్ స్వామి, రామవరం ఇన్చార్జ్ బాను కమల్, టి.వెంకటేశ్వర్లు, అమర్ లాల్మ, బండారి కొమరయ్య, శ్రీపాల్ రెడ్డి, రాజేందర్, ఐ.శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్ , కోరి, కొలుగురి శ్రీనివాస్, దులం ప్రవీణ్, కాంటాక్ట్ కార్మికులు యాకయ్య , శంకర్, దుర్గ ప్రసాద్, మిరియాల శ్రీనివాస్, సంజయ్, ఇబ్రహీం, విజయ్, శ్రీనివాస్, పవన్ , క్రాంతి కుమార్, జ్యోతి, చిన్ని, ఆదాము, హుస్సేన్, రాజు, రవి, స్వామి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# వంకలు దాటి వైద్య సేవలు

**ములకలపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గిరిజన గ్రామాలైన పాలవాగు, పాత గుండాలపాడు, కొత్త గుండాలపాడు గ్రామాల ప్రజలకు మంగపేట పీహెచ్సీ వైద్యులు కృష్ణదీపన్రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వాగులు, వంకలు దాటి వెళ్లి వైద్యశిబిరాలు నిర్వహించి వైద్యసేవలు అందించారు. మలేరియా ప్రభావిత ప్రాంతాలైన గ్రామాల్లో ప్రస్తుత సీజన్లో ముందుజాగ్రత్త చర్యగా ఈ హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. గ్రామాల్లో 90 మందికి చికిత్స నిర్వహించి 12 మంది జ్వరపీడితులను గుర్తించి డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేయగా నెగిటివ్ వచ్చినట్లు తెలిపారు. పాలవాగులో రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి అక్కడ వైద్యశిబిరం ఏర్పాటు చేసి గిరిజన ప్రజలకు వైద్యసేవలు అందించినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు వ్యాప్తిచెందకుండా



టైర్లు, నీటితొట్లు, చిన్న చిన్న డబ్బాల్లో నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు సబ్ యూనిట్ ఆఫీసర్ జీతు రామ్, ఎంటీఎస్ చైతన్య, సూపర్వైజర్లు శ్రీకృష్ణ, నాగమణి, ఎంఎల్‌హెచ్‌పి స్పందన, ఏఎన్ఎం రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు, ఆశాలు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# మొక్కలు నాటిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్..

**ఇల్లందు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



జిల్లా జడ్జి వసంత్ పాటిల్ శనివారం ఇల్లందు కోర్టును సందర్శించిన అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. నిర్మాణంలో ఉన్న మరమ్మతు పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అంతకుముందు జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షు లు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి నర్సయ్య, దంతాల ఆనంద్, నరసయ్య, గోపీనాథ్, నారాయణ, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, రవి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# మొక్కలతోనే మనుగడ..

**ఇల్లందుటౌన్, ఆగస్ట్ 23, ప్రభాతవార్త:**



మొక్కలతోనే మానవాళి మనుగడ ముడిపడి ఉందని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని చెరువు కట్ట కాళీమాత టెంపుల్ వద్ద శనివారం మహిళా సంఘాలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి రోజు మొక్కలకు నీరు పోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లాల్య, ఆర్ఐ శ్రీనివాస్, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుడికి వీల్ చైర్ మంజూరు

**ఇల్లందు అర్బన్, ఆగష్టు 23, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఆదేశానుసారం వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు స్వర్ణలత లెనిన్, వికలాంగ శాఖ అధికార వర్గం సుదిమల్ల చెందిన మానసిక పరివర్తన లేని బల్లెం రోహిత్ ( ఎమ్ఐ పేషంట్ )కి వీల్ చైర్, లెట్రిన్ స్టాండ్ మంజూరు చేశారు. ఈ పరికరాలను శనివారం వికలాంగుల సాజన్ ఇల్లందు మండల టౌన్ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్, నరసన్నలు వారికి అందజేశారు. దివ్యాంగుల సంఘం సభ్యులు చేస్తున్న ఈ కార్యక్రమాలు చూసిన ప్రతి ఒక్కరు వారి పనితీరును ప్రశంసిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగ సంఘ సభ్యులు వల్లపు రాజు, బి ఆర్ శీను,సరోజ నరసయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మద్యం షాప్‌ల రిజర్వేషన్‌లో గౌడ కులస్థులకు న్యాయం చేయాలి



*దమ్మపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
కల్లు గీత సొసైటీ లకు ఇస్తానన్న 25 శాతం రిజర్వేషన్ అమలు ఇటీవల తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మద్యం షాపుల నోటిఫికేషన్ లో లేకపోవడంకల్లు గీత సొసైటీ సభ్యుల దురదృష్టకరమని, మద్యం షాప్‌ల రిజర్వేషన్‌లో గౌడకులస్థులకు న్యాయం చేయాలని గౌడ కుల సంఘ నాయకులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్‌కోరారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కల్లుకు గిరాకీ తగ్గిపోయి,ఒకప్పుడు కుటుంబ పోషణకు ఉపయోగ పడ్డ గీత వృత్తి వల్ల లాభం లేదనుకునిఇప్పటి తరం కల్లు వృత్తికి దూరం అవుతూ, వ్యాపారాల పై దృష్టి సారించిన గౌడయువతకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గౌడులకు మద్యం షాపులలో గత బిఆర్ఎస్‌ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించిందన్నారు. దీనితో గౌడ యువతకు ఆశలు రేకెత్తి గతంలో రూ.2 లక్షల దరఖాస్తు ఫారం రుసుముతో కూడా పెద్ద, యువతకలిసి టెండర్లలో పాల్గొనేవారు. కానీ షాపులను లాటరి పద్ధతిలో తీయడంతోరాష్ట్ర వ్యాప్తంగా మద్యం సిండికేట్ దళారులు రాష్ట్రంలో ఎక్కడో ఉన్న గౌడకులస్తుడి పేరుపై దరఖాస్తు ఫారం వేయించి పోటీ పడటంతో సామాన్య గౌడకులస్తులకు అందని ద్రాక్షలా మారిందన్నారు. మద్యం షాప్ ఆర్థిక వ్యాపారఅభివృద్ధికి ఆసక్తి చూపే సామాన్య గౌడ కులస్తుల పాలిట శాపంగా మారిందని ఆయనవిమర్శించారు. కావున ప్రభుత్వం మండలాల వారిగా ఉన్న స్థానిక గౌడకులస్తులకు మాత్రమే టెండర్లు వేసే విధంగా పునరాలోచన చేయాలని, లేనియెడలకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గౌడ సొసైటీలకు మద్యం షాపులలో 25 శాతం రిజర్వేషన్ కల్పిపించాలని ఆయన కోరారు

## సిపిఐ రాష్ట్రసమితి సభ్యులుగా సయ్యద్ సలీమ్ ఎన్నిక

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*



భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 4వ మహాసభలో అశ్వరావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం ముచ్చటగా మూడోసారి సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితిసభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంతోకాలంగా ప్రజలతో మమేకమై ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాడుతూ, భూ పోరాటాలకు పురిటి గడ్డ అయిన సిపిఐఅశ్వరావుపేట లో పార్టీని ముందుండి నడిపిస్తూ, సుమారు 1000 మంది పేద బడుగుబలహీన వర్గాల ఇల్లు లేని ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి నివాసాలనుఏర్పాటు చేయడానికి కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్న కామ్రేడ్ సయ్యద్‌సలీం కు సిపిఐ రాష్ట్ర సమితిలో ముచ్చటగా మూడోసారి చోటు దక్కటంతో సిపిఐఅశ్వరావుపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సయ్యద్ సలీం మాట్లాడుతూకొన్ని దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై ప్రజల కోసం పోరాటం చేస్తూ పదవులకుఅతీతంగా సిపిఐ పార్టీలో ప్రయాణం కొనసాగిస్తూ వస్తున్నామని ఎన్ని కష్టాలుఎదురైనా పార్టీని వీడకుండా పార్టీని ముందుకు నడిపించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా రెండోసారి సిపిఐ తెలంగాణ రాష్ట్రకార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ కూనంనేని సాంబశివరావుకి కృతజ్ఞతలుతెలియజేశారు. రాష్ట్ర సమితిలో ఎన్నికైన వివిధ జిల్లాల కామ్రేడ్స్ అందరికీ అభినందనలు తెలిపారు.

## అతిథి అధ్యాపక పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిధిఅధ్యాపక పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేసేందుకుగానుదరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ గోపి శనివారం ఓప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల కమిషనర్ ఆదేశాలు మేరకు 202526 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న తెలుగు(01),ఇంగ్లీష్(01), ఎకానామిక్స్(01), హిస్టరీ (01)విభాగాలలో అతిథి అధ్యాపకులనియామకం కొరకు ఈనెల 29న కొత్తగూడెం శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూ జరుగుతుందని అన్నారు. కావున అభ్యర్థులుసంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు 50శాతంమార్కులు ఉండాలని, నెట్, సెట్, పిహెచ్‌డి కలిగిన వారికి ప్రాధాన్యతఇవ్వబడుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 25,26,28 తేదీలలోసాయంత్రం 4గంటల లోపు తమ పూర్తి బయోడేటాతో సత్తుపల్లి జెవిఆర్ కళాశాలలో సమర్పించాలని తెలిపారు.



## మండల వ్యాప్తంగా పాఠశాలల్లో నో బ్యాగ్ డే విద్యార్థులకు ఒకరోజు బ్యాగ్ లేకుండా చేయడం ద్వారా వారికి ఒత్తిడి తగ్గుతుంది.

*తిరుమలాయపాలెం, ఆగస్టు 23(ప్రభాత వార్త)*



మండలంలోని బచ్చోడు, పిండిప్రోలు, తిరుమలాయపాలెం వివిధ గ్రామాల్లో ఉన్న పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చోడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కృష్ణమోహన్ మాట్లాడుతూ..నో బ్యాగ్ డే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అనుగుణంగా అభ్యాసాన్ని మరింత ఆకర్షణీయంగా, ఒత్తిడి లేకుండా, ఆచరణాత్మకంగా మార్చడానికి ప్రవేశపెట్టారని, ప్రతి నాలుగవ శనివారంలో విద్యార్థులు పాఠశాలకు బ్యాగులు లేకుండా హాజరై వివిధ కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా అది వారికి ఆనందాన్ని కలిగిస్తుందని, దాని ద్వారా వారికి విద్యాభ్యాసంపై ఒత్తిడిని తగ్గిస్తుందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులపై పాఠ్యపుస్తకాల బరువును లేకుండా, అభ్యాసాన్ని ఆచరణాత్మకంగా, ఆకర్షణీయంగా, ఒకరోజు బ్యాగ్ లేకుండా చేయడం ద్వారా వారికి ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రామారావు మాట్లాడుతూ... ఈరోజు జరిగిన నో బ్యాగ్ డే కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు వసంతరావు క్రీడలు నిర్వహించగా స్వేచ్ఛగా క్రీడల్లో పాల్గొన్నారు. కొందరు విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి, జాతీయ పతాకం చిత్రలేఖనంలో ఆకర్షణీయంగా నిలవగా, మరి కొందరు విద్యార్థులు నో బ్యాగ్ డే ప్రత్యేక పుస్తకాలను చదివారు.మరికొందరు విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆటలు,పాటలు నిర్వహించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షర్మిల, బి.శ్రీలత, యం.నవీన కుమారి, హరి,విజయ్ చందర్,దేవేందర్, డి.నారాయణ రావు పాల్గొన్నారు.

## వయ్యారి భామ అవగాహన వారోత్సవాలు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వయ్యారి భామ అవగాహనవారోత్సవాల్లో భాగంగా శనివారం కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్,డాక్టర్ పి రవికుమార్‌లు పాల్గొని పార్టీనియం వలన వచ్చే అనారోగ్యసమస్యలను అనగా శ్వాస కోస, చర్మ సంబంధిత సమస్యలను గురించి అలాగే వాతావరణకాలుష్యం, నేల కాలుష్యం వలన వచ్చే నష్టాలను గురించి విద్యార్థులకువివరించారు. అలాగే వయ్యారిభామ రహిత గ్రామాలుగా మార్చడంలో రైతులకి అవగాహనకార్యక్రమాలు కల్పించాలని వాటి వల్ల వచ్చే నష్టాలను వివరించాలనిసూచించారు. వ్యవసాయ కళాశాలలో డాక్టర్ స్రవంతి, డాక్టర్ చ్ఝరాన్సీ రాణివయ్యారి భామ నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగాపార్టీనియం కలుపు నిర్మూలన వ్యవసాయ కళాశాలలో గత వారం రోజులుగాజరుగుతుందని అని అసోసియేట్ డీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతరఅధ్యాపకులు శ్రీనివాస రెడ్డి, రామ్ ప్రసాద్, జంబమ్మ, నీలిమ, శిరీష, శ్రవణ్, విద్యార్థులు పాల్గొన్నారు.




## దోమల కాలం... పారిశుద్ధం శూన్యం





*దమ్మపేట రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త*
:ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో వివిధ గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. ఇళ్ల మధ్యన, మురికి కాలవల్లో మురుగు నిలిచి ఖాళీ ప్రదేశాలలో చెట్ల పొదలు పెరుగుతూ అపరిశుభ్రం తాండవిస్తోంది. దీనితో దోమలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడం కేంద్ర, రాష్ట్ర నిధులు నిలిచి పారిశుద్ధం అస్తవ్యస్తంగా మారింది. ప్రతి వర్షాకాలంలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే నిర్వహించాల్సి ఉంటుంది. మురుగు కాలవలు శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం, దోమల నియంత్రణకు రసాయనాలతో పిచికారి, ఫాగింగ్ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. వర్షాకాలం ప్రారంభమైన అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టలేదు. ప్రజలు ఇప్పటికే జ్వరం, జలుబు, ఒళ్ళు నొప్పులతో ఆస్పత్రులు తిరుగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలని అలాగే బ్లీచింగ్ తో వాటర్ ట్యాంకులు శుభ్రపరచి, గ్రామంలో మురికి కాలువలు వద్ద బ్లీచింగ్ చల్లాలని ప్రజలు కోరుతున్నారు.

## పనుల జాతర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన పనుల జాతరకార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణపాల్గొన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణఉపాధిహామీ పథకం ద్వారా మల్కారం, పెద్దగొల్లగూడెం, మారప్పగూడెం,మందలపల్లి, మల్లారం కాలనీ, గొర్రెగుట్ల గ్రామాల్లో రూ.61.38లక్షల నిధులతోసిసిరోడ్లు, క్యాటిల్‌షెడ్లు, మ్యాజిక్ సోక్ పిట్లు, కల్వర్టుల పనులకుజారె భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వికెడివి కళాశాలలో ప్రెషర్స్‌డే సెలబ్రేషన్స్

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*





స్థానిక వికెడివి కళాశాలలో ఫ్రెషర్స్‌డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితియసంవత్సరం విద్యార్థులు స్వాగతిస్తూ వేడుక జరిపారు. ఈ సందర్భంగావిద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలుఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శేషుబాబు, కాంప్లెక్స్‌హెచ్‌ఎం హరిత, నల్లపు కొండలరావు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

*కారేపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త*

ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా కాకపోవడంతో అగ్రహారం చెందిన రైతులు శనివారం ఉదయం కారేపల్లి లో ధర్నా చేపట్టారు. అనేక గ్రామాల నుండి రైతులు యూరియా కట్టల కోసం సహకార సంఘం వద్ద బారులు తీరారు. సహకార సంఘానికి వచ్చిన యూరియా సరఫరా కనుగొనడం గా ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున సిబ్బంది పంపిణీ చేశారు. దీంతో కొందరు రైతులకు యూరియా అందకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు. దీంతో రహదారి మార్గంపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రోజులుగా సహారా కార సంఘం కు సరఫరా అవుతున్న యూరియాను కూపన్ల ద్వారా ప్రతి రైతుకు ఒక యూరియా బస్తా చొప్పున పంపిణీ చేస్తున్నారుప్రధానంగా మిర్చి వరి పంటలు ఎదుగుదలకు యూరియా అవసరమున్న క్రమంలో తమ పనులు వదిలిపెట్టుకొని రైతులు యూరియా కోసం రావలసిన పరిస్థితి నెలకొంది. పలువురు రైతులు మాట్లాడుతూ యూరియా కోసం క్యూలో నిలబడలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారురైతులకు సరిపడా యూరియా అందజేయడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది యూరియా కొరత ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎదుగుదలకు అవసరమైన సమయంలో యూరియా లేకపోతే దిగుబడును తగ్గిపోతాయని తెలిపారు యూరియా కొరత



లేదని చెబుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులకు రైతులు పడుతున్న కష్టాలు కనిపించడం లేదని ప్రశ్నించారు. సొసైటీలో ఒక్క రైతుకు ఒక యూరియా బస్తానే ఇస్తున్నారన్నారు. ఒక్క యూరియా బస్తాతో పంటలు ఎలా సాగు చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.. రైతులు నినాదాలు చేస్తూ మండల వ్యవసాయ అధికారి వస్తేనే ధర్నా విరమిస్తామని పట్టుపట్టారు. సమాచారం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి రైతుల వద్దకు వచ్చి నచ్చచెప్పి జిల్లా అధికారులతో మాట్లాడి ఆదివారం యూరియా సరఫరా జరిగేలా చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.




# హాస్టల్స్ తనిఖీ చేసిన ఎంపీ ఓఏఈ

*కారేపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త*




మండల కేంద్రమైన కారేపల్లి లో గల మోడల్ స్కూల్ గాంధీనగరం ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ శనివారం ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏఈ నరేందర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అందజేస్తున్న భోజనం మోలిక పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా హాస్టల్లో విద్యార్థులకు సరఫరా చేస్తున్న భోజన వసతిని, వంట రూము, స్టాక్ రూములను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశానుసారం వేడి వేడి అన్నం వడ్డించాలని, మెనూ క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు.ప్రధానంగా పరిసరాల పరిశుభ్రత పై ఎప్పటికప్పుడు సమీక్షి ంచాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హాస్టల్లో పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు సంబంధిత కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు పనులు కల్పించాలి

*కారేపల్లి ఆగస్టు 23 ప్రభాతవార్త*

కాంట్రాక్ట్ రైల్వే కార్మికులకు గత రెండు నెలల నుండి పనిలేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని బాధిత కుటుంబాలు వీధిన పడుతున్నాయని తక్షణమే యాజమాన్యం పని కల్పించాలని (టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య అధికారులను కోరారు. సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్ సివిల్ ఇంజనీర్ ప్రవీణ్ ను శనివారం యూనియన్ ప్రతినిధి బృందం కలిసి కార్మికుల సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు గత 30 సంవత్సరాలుగా 12 కుటుంబాలు ఈ సంస్థ పై ఆధారపడి పనిచేస్తున్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు వ్యక్తులకు




అప్పజెప్పడం కోసం లాభాలు నడుస్తున్న పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం పూనుకోవటం వల్ల పనులు లభించక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు . వారికి గతంలో చేసుకున్న ఒప్పంద మేరకు రెండు నెలలు దాటిన పని కల్పించకుండ కాలయాపన చేస్తున్నారని వెంటనే పని కల్పించాలని వారు కోరారు. మాదారం రైల్వే కార్మికులకు గతంలో ప్రతినెల 26 మాస్టర్లు పని కల్పించారు. ఇప్పుడు సంస్థ నష్టాల్లో ఉందని దాదాపు మూడు సంవత్సరాల నుంచి 10, 15, మాస్టర్ లతో మాత్రమే సరిపుచ్చుకొని పనిచేస్తున్నారు. కంపెనీ లాభాలతో కాంట్రాక్ట్ కార్మికులు పుట్టగొడుతున్నారని వారు ఆరోపించారు. సమస్య పరిష్కరించకపోతే కార్మిక వర్గం ఆందోళన చేపడుతుందన్నారు. యాజమాన్యం సంఘాలు లేకుండా చేసే ప్రయత్నాలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని తమ హక్కులను సాధన కోసం కార్మి పోరాటానికి సిద్ధం కావాలన్నారు .ఈ కార్యక్రమాల్లో( టి యు సి ఐ) మాదారం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కైరుద్దీన్, బాదావత్ వీరు, రవికుమార్, ఇబ్రహీం, హుస్సేన్, ఈరన్న, లక్షీ ్మనారాయణ, కళావతి, ప్రసాద్, షేక్ మీరా, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి

*కామేపల్లి, ఆగష్టు 23 ప్రభాత వార్త :*

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో దోమల నివారణకు గాను ఫాగింగ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష ్మయ్య శనివారం కోరారు. వర్షాకాలం దృష్ట్యా దోమల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తద్వారా అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే ఫాగింగ్ చేయాలని కోరారు.దోమల బెడద నివారణకు,సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లీచింగ్ తో పారిశు ధ్ద్య,క్లోరినేషన్ పనులు నిర్వ హించాలని కోరారు.అదే వి ధంగా ఇంటింటా చెత్తను సేకరించాలని అన్నారు.గత కొంతకాలంగా పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చెత్త సేకరణ చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.తద్వారా పారిశుధ్యం కూడా లోపించిందని తెలిపారు.

# శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి

*కామేపల్లి,ఆగష్టు 23 ప్రభాతవార్త :*

శాంతియుత వాతావరణం లో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలని కారేపల్లి రూరల్ సీఐ బి.తిరుపతి రెడ్డి, కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ కోరారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం నిర్వహిం చిన శాంతి కమిటీ సమావేశంలో వారు ఉత్సవాల నిర్వాహకులు,కమిటీ సభ్యకు పలు సూచనలు చేశారు.వినాయక ఉత్సవాలకు పోలీస్ శాఖ నుండి అను మతి తీసుకోవటంతో పాటు నిబంధనలు కూడా పాటించాలని కోరారు.మండపం వ ద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.నిర్దేశించిన సమయానికి నిమజ్జ నం పూర్తి చేయాలని అన్నారు.ప్రజా రవా ణాకు ఎమర్జెన్సీ వాహనాలకు ట్రాఫిక్ ఇ బ్బంది



లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.స్థలం ఏర్పాటు కోసం సంబంధి త శాఖ వారితో అనుమతులు తీసుకోవా లని అన్నారు.రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్ల ను ఉపయోగించుకో వాలని అన్నారు.శోభయాత్ర సమయాల్లో డీజేలను ఉపయోగించ రాదని అన్నారు. మద్యం సేవించడం,అసభ్యకరమైన నృ త్యాలు చేయవద్దని కోరారు.పోలీస్ అధి కారులు వచ్చినప్పుడు పాయింట్ పుస్త కంలో విధిగా సంతకం చేయించుకోవాల ని అన్నారు.సోషల్ మీడియాలో వచ్చే వ దంతులు నమ్మవద్దని ఏమైనా సమస్య లు ఉంటే పోలీస్ అధికారులను లేదా, 100 నంబర్ ను సంప్రదించాలని అన్నా రు.

నిబంధనలు విధిగా పాటించా లని కోరారు.ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులు,కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, సర్వ మతాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

మండలంలోని సిరిపురం మాజీ సర్పంచ్ వెంపటి అప్పారావు మృతి పార్టీకి తీరని లోటు అని నాయకులు అన్నారు. ॰ మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో అప్పారావు చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఎన్ని నిర్బంధాలు ఏర్పడ్డప్పటికీ ధైర్యంగా నిలబడి నాయకులకు రక్షణ కల్పించి ముందుకు సాగారన్నారు. ఆయన ఇల్లే పార్టీ కేంద్రంగా నడిచిందన్నారు.

# వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం

*కామేపల్లి, ఆగష్టు 23 ప్రభాత వార్త:*

కామేపల్లి పోలీస్ స్టేషన్ లో కారేపల్లి రూరల్ సిఐ బి. తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి. సాయి కుమార్ ను శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.జై గణేష్ భక్తి సమితి జిల్లా బాధ్యులు,వైస్ ప్రెసిడెంట్ రాయల వీరఅన్నధ్వర్యంలో ఆర్గనైజర్ దేవేండ్ల కోటేశ్వరరావు,మాజీ వార్డ్ మెంబర్ యు.రాము,యూత్ బాధ్యులు జి.నరసింహారావు డి.పవన్ తదితరులు శాంతి కమిటీ సమావేశం అనంతరం మర్యాదపూర్వకంగా కలిసివారిని సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వినాయక నిమజ్జనంలో పాటించవలసిన నియమ నిబంధనలు, అంతరించిపోతున్న భారత జాతీయ కళ



లైన కొమ్ము నృత్యం,కోలాటం,బోనాలు భజన సంకీర్తనలు,ఆది వాసుల నృత్యాలు,గిరిజన నృత్యాలు,సనాతన ధర్మానికి సంబంధించిన కళాకృతులు ను ప్రోత్సహించి వినాయక మండపాలలో ప్రదర్శించి అంతరించిపోతున్న జీవ కలలను ఆదరించి వారి జీవనోపాధికి ఇతోధికంగా సహకరించాలని వీరన్న కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి మండపాలలో అన్నదానాలు,పాఠశాలల్లో పేద విద్యార్థుల చదువుకు కావలసిన పుస్తకాలు,నోట్ బుక్స్ కమిటీ సభ్యులు ఇచ్చి వారి భవిష్యత్తుకు తోడ్పడవ లసిందిగా కోరారు.సర్వమత పెద్దలకు భారతీయ సౌరభత్వం,సోదర భావం, మత సామరస్యంను వివరించడం జరిగింది. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్యారం బోర్డ్, చెస్,వాలీబాల్,క్రికెట్, భారతీయ జాతీయ క్రీడ కబడ్డి తదితర ఆటలు ఆడి ఆరోగ్యాన్ని ఆయుష్షును పెంపొందించుకోవాలని సూచించడం జరిగింది. మండలం లో శాంతి కార్యకలాపాలకు విఘాతం కల్పిస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోబడతాయని సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న,బీసీ కాలనీ వడ్డెర కుల ప్రతినిధి,యూత్ నాయకులు గుంజి నరసింహారావు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దేవుళ్ళ కోటేశ్వరరావు,డి. పవన్, కామేపల్లి కి చెందిన మొండ్రు పుల్లయ్య గురు స్వామి పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులకి నిబంధనలు పాటించండి

**- కమిటీ బాధ్యులతో అధికారులు సమీక్ష**

సత్తుపల్లి ఆగస్టు 23 (ప్రభాతవార్త :

ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో అధికారులు సూచించిన నిబంధనలు ప్రకారం ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలు నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులను వివిధ శాఖల అధికారులు కోరారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే నరసింహన్ అధ్యక్షతన శనివారం గణేష్ నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా ప్రశాంత వాతావరణంలో నడిచేటట్లు రెవెన్యూ, పోలీసు, విద్యుత్తు, ఫైర్ శాఖల అధికారులు ఉత్సవ కమిటీ లా బాధ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ దిగువ తెలిపిన సూచనలు గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు పాటించాలని అధికారులు సూచించారు. మండపాల వద్ద విద్యుత్ వినియోగం కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలని,మండపంనకు పోలీస్ శాఖ వారి వద్ద రిజిస్టర్ చేసుకొని అనుమతి పొందాలని, మండపల వద్ద డి. జే సౌండ్ లకు అనుమతి లేదని, మండపల వద్ద మైక్ రాత్రి 10.00 గం.ల వరకు మాత్రమే ఉపయోగించాలని, గణేష్ ఉత్సవ కమిటీ వారు మండపల వద్ద ఎలాంటి




అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని, మండపల వద్ద ఉత్సవ కమిటీ వారు వీలైతే సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవలెను అనిఅధికారులుసూచించినారు.ఉత్సవ కమిటీ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం అగువరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిషనర్ కే నరసింహ, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, విద్యుత్ శాఖ ఏఈ శరత్ శాఖల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు హాజరైనవారిలో ఉన్నారు.

## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...

**- శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి ఆగస్టు 23 (ప్రభాతవార్త :

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారిచే స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. వివిధ కళాశాలలకు చెందిన 25 మంది యువకులు రక్తదానం అందించారు. రక్తదాతలకు పండ్లు, ప్రశంస పత్రాలు అందజేశారు. బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ముఖ్య కార్య నిర్వాహకులు దాదీ ప్రకాష్ మణి 18వ మెమోరియల్ డే ని విశ్వ బంధుత్వ దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సమాజ సేవా విభాగం తరపున బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయటం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమేనని అభిప్రాయపడ్డారు. యువత చెడు వ్యసనాలకు



దూరంగా ఉంటూ ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో తన వంతు బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ చీఫ్ డాక్టర్ ఆకాష్ , ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బ్రహ్మ కుమారీస్ సేవా కేంద్రం నిర్వాహకులు బ్రహ్మ కుమారి రాధిక , జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపి, లయన్స్ క్లబ్ తరపున ధారా కృష్ణారావు , రవి , రమేష్ బ్రహ్మ కుమారీస్ సత్తుపల్లి శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత సురవరం మృతి పార్టీకి తీరని లోటు: దండు

సత్తుపల్లి ఆగస్టు 23 (ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు భారతదేశంలో అనేక కార్మిక చట్టాలకు ఆద్యం పోసిన పీడిత తాడిత ప్రజల ఆశాజ్యోతి తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా నిలిచిన ధీరుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి వామపక్ష ఉద్యమాలకు దేశంలో కార్మికకర్షగా పీడిత ప్రజానీకానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ సత్తుపల్లి రింగు సెంటర్లో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల వయసులోనే స్కూల్లో బ్లాక్ బోర్డు షాక్ పీసు ప్రభుత్వం ఇవ్వాలని ప్రారంభించిన ఉద్యమాన్ని జిల్లా స్థాయిలో డీఈఓ స్థాయికి తీసుకెళ్లి ప్రతి స్కూల్లో బ్లాక్ బోర్డులో చాక్ పీస్ ఏర్పాటు చేసే విధంగా ప్రారంభమైన తన పోరాట ప్రస్థానం ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా కార్యదర్శిగా ఏఐ వైఫ్ ఆల్ ఇండియా కార్యదర్శిగా సిపిఐ పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా తన ప్రస్థానంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించి పీడిత తాడిత ప్రజల కోసం కార్మిక కర్షక



వర్గం కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అటువైపుల చట్టం తయారు చేయడంలో తన యొక్క పాత్రను చూపించిన యోధుడని ఆయన జీవితం పీడిత ప్రజలకు దేశానికి అంకితం చేశారని ఆయన మరణం పేదప్రజానీకానికి తీరనిలోటు అని దండు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి టౌన్ కార్యదర్శి నిమ్మటూరిరామకృష్ణ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు టౌన్ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు రాజశేఖర్ కోలేటి వెంకటేశ్వర్లు నాగరాజు పుట్పాత్ యూనియన్ నాయకులు కృష్ణా రాంబాబు సత్యం వీరస్వామి తులసమ్మ ప్రసాదు జయమ్మ జ్యోతి వెంకటేశ్వర్లు ప్రసాదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత సూరవరం మృతి పార్టీకి తీరని లోటు

**- సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రంజాన్ బి**

వేంసూర్, ఆగస్టు 23, (ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి,పీడిత ప్రజల ఆశాజ్యోతి తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగా నిలిచిన ధీరుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని,ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి వామపక్ష ఉద్యమాలకు,దేశంలో కార్మిక కర్షక పీడిత ప్రజానీకానికి తీరని లోటు అని,సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.రంజాన్ బి అన్నారు.కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ మండల కేంద్రమైన వేంసూరులో శనివారం రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిగా నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా,తన ప్రస్థానంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించి పీడిత ప్రజల కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించి,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అడవి హక్కుల చట్టం



తయారు చేయడంలో తన యొక్క పాత్రను పోషించిన యోధుడని,ఆయన జీవితం పీడిత ప్రజలకు దేశానికి అంకితం చేశారని,ఆయన మరణం పేద ప్రజానీకానికి తీరని లోటు అని రంజాన్ బి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ,సిపిఎం మండల సహాయ కార్యదర్శి కిన్నెర.మారయ్య,యువజన సమైక్య డి సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు షేక్.హమీద్,ఎస్కె.బాజీ కృష్ణవేణి,తిరుపతమ్మ,రాధిక,గోరి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాలలో కుంటుపడిన పరిపాలన వ్యవస్థ..

**- బిజెపి రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు**

సత్తుపల్లి ఆగస్టు 23 (ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ ప్రవాసి యోజనలో భాగంగా సత్తుపల్లి మండలానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు , పార్టీ మండల అధ్యక్షులు సాలి శివ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం కిష్టాపురం,రేజర్ల ,కొత్తూరు గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం అయ్యారు. గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసిల పదవీ కాలం ఎప్పుడో ముగిసినప్పటికీ ఓడిపోతామన్న భయంతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించటం లేదన్నారు .గ్రామాలలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, గ్రామాలలో పారిశుద్ధ్యం అటకెక్కిందని, తాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలకు రావలసిన నిధులన్నీ వ్యర్థమైపోతున్నాయని ఆయన అన్నారు. ప్రజలు తమ గోడును వెళ్లబోసుకోవడానికి ప్రజాప్రతినిధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాణి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు సత్తుపల్లి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక నాయకులతో కలిసి నీళ్లతో కడిగి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అంతేకాక రేజర్ల గ్రామంలో రైతులను కలుసుకొని రైతులు తమకు యూరియా సకాలంలో అందటం లేదని వారి దృష్టికి తేవడం జరిగింది. దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయటానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని యూరియాను దొంగతనంగా గోడౌన్స్ ల లో నిల్వచేసి చేసిన వారికి కొమ్ముకాస్తూ కృత్రిమ యూరియా కొరతను సృష్టిస్తుందని ఆయన ఆరోపించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ బండారాన్ని బయటపెడతా అని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన ఎరువులను ఇవ్వాల్సిన దానికన్నా ఎక్కువనే సరఫరా చేస్తుందన్నారు. యూరియా కొరత అతి తక్కువ కాలంలోనే పరిష్కారం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం దృష్టి కూడా తీసుకు వెళ్లటం జరిగిందన్నారు. కేంద్రం రైతులను ఆదుకోవడానికి ఎరువులపై అత్యధిక సబ్సిడీలు ఇవ్వటమే గాక, ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 రూపాయలు ఇస్తుందని, అంతేగాక ప్రతి సంవత్సరం పంటలకు మద్దతు ధర పెంచడం జరుగుతుందన్నారు. కాబట్టి నరేంద్ర మోదీ గారు ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షపాత గానే వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు టౌనమండల అధ్యక్షుడు విజయ్ మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ జిల్లా స్టేట్ కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్ మండల మాజీ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రహమతుల్లా మండల ఉపాధ్యక్షుడు ఎస్ కే సుభాని .సత్యనారాయణ రెడ్డి. సంజీవరెడ్డి. కృష్ణ స్వామి. టౌన్ ప్రధాన కార్యదర్శి శివ యాదవ్ కార్యదర్శి కార్తీక్ సీనియర్ నాయకులు చీకటి వసంతరావు శేషగిరిరావు దారావత్ రామారావు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 31న మద్దూరి నగేష్ బాబు సమగ్ర కవిత్వం పరిచయ సభ

ఖమ్మం కల్చరల్ ఆగస్టు 23 (ప్రభాతవార్త:

డాక్టర్ ఖాజా, డాక్టర్ కోయి కోటేశ్వరరావు సంపాద కత్వంలో వెలువడిన దళిత సాహిత్య దళ నాయకుడు, మహాకవి మద్దూరి నగేష్ బాబు సమగ్ర కవిత్వం పరి చయ సభ ఈ నెల 31 ఆదివారం సాయంత్రం ఖమ్మం విడి వోస్ కాలనీ సర్వజ్ఞ స్కూల్ లో జరుగుతుందని జాషువా సాహిత్య వేదిక ఖమ్మం బాధ్యులు డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యాలు నిరసిస్తూ బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**నేలకొండపల్లి, ఆగష్టు 23 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలు నివసిస్తూ వారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన జరిపారు. అనంతరం, మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో యం.యర్రయ్యకు వారు వినతిపత్రాలను అందజేశారు. ఈ ధర్నా ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజేపి పార్టీ ఇంచార్జ మార్తి వీరభద్రప్రసాద్ మాట్లాడుతూ అమలు కాని హామీలు ఇచ్చి తెలంగాణ లో కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలో వచ్చిందని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. మండలం లోని అన్నీ గ్రామల్లో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను వెంటనే రాష్ట వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సరఫరా చేయాలని, యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజురు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ప్రధాన కార్యదర్శులు బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, బిజేపి పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పురాణం దివాకర్, కందరబోయిన వెంకటరమణ , మన్నె రాధాకృష్ణ, పిట్టల సూరిబాబు ,కొండ హర్షవర్ధన్, కందరబోయిన గోపి, శివయ్య, అల్లి భూలక్ష్మి ్మ, పొతనబోయిన శేషగిరి, గెల్లా చక్రపాణి,గెల్లా సాయి, గెల్లా ప్రవీణ్, కాళంగి వెంకటేశ్వర్లు, గురిజాల వీరబాబు, ఎలెగేటి వెంకటేష్ తదితరుల పాల్గొన్నారు.

# విగ్రహాల ఏర్పాటుకు అన్ని అనుమతులు తప్పనిసరి.!

**తిరుమలాయపాలెం, ఆగష్టు 23(ప్రభాత వార్త)** వినాయక చవితి, భారతీయుల అతిముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండుగ అని,అలాంటి పండుగలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి అన్నారు.శనివారం తిరుమలాయపాలెం మండలం స్థానిక పోలీస్ స్టేషన్ లో వినాయక చవితి విగ్రహాల నిర్వహణపై ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వినాయక చవితి,భారతీయుల అతిముఖ్యమైన పండుగలలో ఇది ఒక పండుగని, పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని, అలాంటి పండుగలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు అన్నారు. మండపాల ఏర్పాటులో అన్ని విధాల జాగ్రత్తలు పాటిస్తూ..విద్యుత్ అధికారులు సూచనలు పాటించాలన్నారు. మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు!!చేసుకోవాలని, పోలీస్ స్టేషన్ లో వివరాలను నమోదు చేసుకొంటూ నిబంధనలను పాటించాలని, గణేష్ ప్రతిమలను పర్యావరణానికి హాని చేయని మట్టితో తయారుచేయించుకోవాలని, పర్యావరణాన్ని కలుషితం చేసే రసాయన రంగులు, ప్లాస్టిక్ పూసలు వాడకుండా, మట్టి వినాయకులను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. గ్రామాలు నిర్దేశించిన నిమజ్జన పద్ధతులు, ప్రదేశాలను మాత్రమే అనుసరించాలని, పండుగ సందర్భంగా చేసే ప్రసాదాలు ఆరోగ్యం కోసం, ఆనందం కోసం ఉండాలని తెలిపారు. గణపతి పండుగ సమాజంలో ఐక్యతను, స్నేహాన్ని పెంపొందించేందుకు తోడ్పడాలి తప్ప, వివాదాలకు చోటు ఇవ్వద్దని, ఈ పండుగ శ్రేయస్సు, జ్ఞానం మరియు సంపద వృద్ధిని కోరుతూ జరుపుకోవాలన్నారు. అదే విధంగా విగ్రహాలను ప్రతిష్టించే వారు ఉదయం 06 నుంచి రాత్రి 10 గంటల వరకే ధ్వని వర్ధకాలను ఉపయోగించాలన్నారు. చుట్టు ప్రక్కల ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతిమను ప్రతిష్టించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఇది పది రోజుల పాటు



కొనసాగే హిందూ పండుగ మాత్రమేనని గుర్తు చేశారు. విగ్రహాలను నిమజ్జనం చేసే సందర్భంలో ఎక్కువ మంది స్వయం సేవకులను ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు వారు సూచించిన రూట్ మ్యాప్ తప్పనిసరి పాటించాలన్నారు. ఊరేగింపు సందర్భంగా నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అలాగే గణపతి ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు కమిటీలో ఒకరు పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎక్కడైనా గొడవలు జరిగితే కేసులు నమోదయితాయని తెలిపారు. విద్యార్థులు ఘర్షణలకు పాల్పడితే వారిపై కేసులు నమోదవుతాయని, దాని ద్వారా వారి ఉద్యోగ భవిష్యత్ నాశనం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, ఎస్సై కూచిపూడి జగదీష్, విద్యుత్ అధికారులు, గణపతి ప్రతిష్ట నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి!!

**నేలకొండపల్లి, ఆగష్టు 23 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం నేలకొండపల్లి లోని ఎస్ఎంఎస్ హాస్టల్ విద్యార్థుల సమస్యలపై కెవిపిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేశారు. ఈ సర్వేలో పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ హాస్టల్ లో 160 మంది విద్యార్థులు ఉంటున్నారని, వారికి తాగటానికి మిషన్ భగీరథ వాటర్ సౌకర్యం లేక బోర్వెల్ వాటర్ తాగుతున్నారని అన్నారు. ప్రస్తుత వర్షాలకు బోర్ వెల్స్ వాటర్ కలుషితమై విద్యార్థులు వ్యాధుల బారిన పడే ప్రమాదం



ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ సక్రమంగా లేకపోవడంతో పాటు వాష్ బేసిన్స్ సరిపడా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ఆరు నెలలుగా హాస్టల్ వార్డెన్ తో పాటు అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు, తేళ్లు వంటివి హాస్టల్ గదులలోకి వస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు అవసరమైన ప్లే గ్రౌండ్ సౌకర్యం లేక ఆటలకు దూరమవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, వార్డెన్ తో పాటు సిబ్బందికి పెండింగ్ వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు స్టాలిన్, వీరబాబు, తిరుపతిరావు, నవీన్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఉత్సాహంగా 'నో బ్యాగ్ డే..'

**కూసుమంచి, ఆగష్టు 23 (ప్రభాతవార్త) :** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగిఉన్న సృజనాత్మకతను బయటికి తీసుకురావడానికి, వారిలో నూతన ఆవిష్కరణలకు ఆలోచన రేకెత్తించడానికి మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించడం జరిగిందని ఎంఈవో బీవీ రామాచారి తెలిపారు. విద్యార్థులపై బడి భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుంచి ప్రతినెల నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే' అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా శనివారం మండలంలోని అన్ని పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలను ఉపాధ్యాయుల సారథ్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమాలను మండల విద్యాశాఖాధికారి రామాచారి నేలపట్ల, కంసలితండా, లోక్యాతండ, పాలేరు ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థులు చేపట్టిన మట్టి వినాయకుల తయారీ, బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, పొడుపు కథలు, తదితర సృజనాత్మక కార్యక్రమాలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఎంఈవోతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## నానో యూరియాతో అనేక ప్రయోజనాలు..





**కూసుమంచి, ఆగష్టు23 (ప్రభాతవార్త) :** నానో యూరియా వాడకంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులకు నానో యూరియా ప్రయోజనాలను వివరించారు. 500మిల్లీ లీటర్ల నానో యూరియా ఒక బస్తా యూరియాతో సమానమని తెలియజేశారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో ఖర్చు తక్కువ అవుతుందని, నేరుగా ఆకుల పైన పిచికారీ చేయడం వల్ల నత్రజని వినియోగ సామర్థం ఎక్కువగా ఉంటుందని, పురుగు మందులతో కూడా కలిపి పిచికారీ చేసుకోవచ్చని తెలిపారు. వాతావరణ, నీటి కాలుష్యం, భూమి కాలుష్యాన్ని కూడా నానో యూరియా వాడడం వల్ల తగ్గించవచ్చని సూచించారు. అనంతరం కేశవాపురం గ్రామంలోని లక్షీ ్మనారాయణ అనే రైతు వరి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ వారి సూచన మేరకు నానో యూరియా, నానో డీఏపీ కలిపి పిచికారీ చేయగా వారి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య, ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష్యం

**నేలకొండపల్లి, ఆగష్టు 23 ప్రభాతవార్త:**



చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల సంక్షేమమే లక్ష ్యమని, వారికి కమిటి అండగా నిలుస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం వెల్లడించారు. శనివారం అనారోగ్యంకు గురైన రాయగూడెం గ్రామంకు చెందిన చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సొసైటీ సభ్యుడు వెన్నబోయిన జనార్దన్ ను ఆయన పరామర్శించారు. ఆరోగ్యపరమైన యోగ, క్షేమాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. అలాగే, రూ.20 వేల ఆర్థిక సహాయం ను ఆయన అందజేశారు. అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన సొసైటీ సభ్యుడు నాగయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. మృతుడు నాగయ్య చిత్రపటం వద్ద ఆయన నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయంను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కార్యదర్శి పృద్వీ, డైరెక్టర్ లు బలరాం, శేషయ్య, వెంకటరమణ, గ్రామ పెద్దలు రోశయ్య, నాగయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి...

**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు చేపట్టాలి**

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు. శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం, టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్ధాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# జియోథర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంపుకు అవకాశాలు పరిశీలించాలి

**- బొగ్గు ఉత్పత్తికి యంత్రసామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి**

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కే.వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :** మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జియో థర్మల్ ప్రస్తుత ఉత్పత్తి సామర్థ్యం 20కిలోవాట్స్ కంటే అధికంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంపుకు అవసరమైన అవకాశాలను పరిశీలించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) కే.వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత మండలంలోని పగిడేరు గ్రామంలో జియోథర్మల్ విద్యుత్ ప్లాంటును పరిశీలించారు. అనంతరం పీకేఓసీ-4, మణుగూరుఓసీని పరిశీలించి బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జియోథర్మల్ ఉత్పత్తి సామర్థ్యం పెంపుకు అవసరమైన అవకాశాలను పరిశీలించాలన్నారు. వర్షాల కారణంగా ఓసీ క్వారీల్లో చేరిన నీటిని త్వరగా పంపుల ద్వారా బయటికి పంపాలని, బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమిష్టి కృషిచేయాలని, పనిగంటలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, జీఎం(ఆర్అండ్డీ) కనకయ్య, జీఎం(ఎక్స్ ప్లోరేషన్) శ్రీనివాస్, డీజీఎం(ఎక్స్ ప్లోరేషన్) రాజ్కుమార్, డీజీఎం(ఆర్అండ్డీ) శ్రీనివాస్, ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, డీజీఎం(సర్వే) దయాకర్, మణుగూరుఓసీ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్రావు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్రాజ్, ప్రాజెక్టు ఇంజనీరు ఎం.రమేష్బాబు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి...

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




**కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన, డిపిఓ చంద్రమోళి, డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు, మున్సిపల్ కమిషనర్లు, కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, కోశాధికారి వందనపు శ్రీధర్, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకే నో బ్యాగ్స్ డే

**- మండల విద్యాశాఖ అధికారి నివేదిత**

**కల్లూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్లూరు లోని ప్రభుత్వ పాఠశాలల్లో నాలుగో శనివారం విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీసేందుకు, ప్రోత్సహించేందుకు నో బ్యాగ్స్ డే ప్రధాన ఉద్దేశం అని మండల విద్యాశాఖ అధికారి నివేదిత తెలిపారు. నూతనంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నెలలో నాలుగో శనివారము విద్యార్థుల్లో పలు రంగాల్లో నైపుణ్యతను వెలికి తీసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారి పేర్కొన్నారు. విద్యార్థులు గాంధీ మహాత్ముడు, ప్రస్తుతం ఉన్న కుటుంబాలలో ఐక్యత, విభేదాలు, విచిత్ర వేషధారణలు ప్రస్తుతం నడుస్తున్న సాంస్కృతిక రంగాలలో ప్రజలకు అర్థమయ్యే విధంగా జీవన విధానాలు జీవనోపాదులు తదితర రంగాలలో అవగాహన కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు .అదేవిధంగా జాతీయ నాయకులు మాట్లాడే విధానము నడవడికలు స్వాతంత్ర్య నాయకుల మహిళా నాయకుల పోరాటయోధుల పోరాట విధానాన్ని మాటలను ప్రత్యక్షంగా వేషధారణ ద్వారా విద్యార్థుల వేషధారణ ద్వారా వివరించారు. అనంతరం వేషధారణల ద్వారా సాంస్కృతిక రంగాల ద్వారా ప్రతిభ చాటిన వారికి మండల విద్యాశాఖ అధికారి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకున్నారు. అనంతరం మిఠాయిల పంపకం జరిగింది.

# సురవరం ఆశయసాధనకు కృషిచేయాలి

**- సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు23 :

సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని సీపీఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సంతాపసభలో పాల్గొని మాట్లాడారు. తొలుత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, జంగం మోహన్‌రావు, ఆర్.లక్ష్మినారాయణ, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జీవీ, వై.రమేష్, వేర్పుల నరేష్, రుద్ర నాగరాజు, కొత్తపల్లి సీతారాములు, వి.వెంకటేశ్వర్లు, వై.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# వినాయక ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**- కల్లూరు ఎస్సై డి హరిత**

*కల్లూరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:*

మండలంలో గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కల్లూరు ఎస్సై డి హరిత వినాయక ఉత్సవాల కమిటీ ల వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కల్లూరులోని రక్షకబట నిలయంలో మండల పరిధిలోని పలు గ్రామాలలో వినాయక ఉత్సవాల కమిటీల వారితో అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. పోలీస్ వారి అనుమతి తీసుకున్న తర్వాతనే మండపాలను ఏర్పాటు చేసుకొని ఉత్సవాలను జరుపుకోవాలని పేర్కొన్నారు. పాటించవలసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆమె గణేష్ ఉత్సవ కమిటీ వారిని కోరారు. విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలని, మండపంలోకి కోతులు, కుక్కలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని, మండపాల వద్ద రోజువారీగా వాలంటీర్లు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. మండపాల వద్ద అన్య మతాలను కించపరిచే విధంగా నృత్యాలు, ప్రసంగాలు చేయరాదని, మద్యం సేవించి పాటలకు డ్యాన్సులు వేయరాదని, మండపంలో పోలీస్ అధికారులు ఇతర అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు ఒక పాయింట్ పుస్తకం తప్పనిసరిగా మండపంలో ఉంచాలని గణేష్ ఉత్సవ కమిటీలను కోరారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ అధికారులు, పోలీస్ అధికారులు నిర్ణయించిన ప్రాంతంలోని గణేష్ నిమజ్జనాలు చేయాలని గణేష్ ఉత్సవ కమిటీలను ఎస్సై కోరారు.



# పర్యావరణ రహిత వినాయక విగ్రహాల పంపిణి చేసిన సండ్ర

పెనుబల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలోని వెంకటేశ్వర గోశాలలో రాబోయే వినాయక చవితి వేడుకల దృష్ట్యా, గోశాల నిర్వాహకులు శ్రీనివాస్ ఆచార్యులు ఆధ్వర్యంలో గోమయంతో తయారుచేసిన పర్యావరణహిత వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల విలువల కోసం ఇలాంటి కార్యక్రమాలు అత్యంత అవసరమని, గోశాల నిర్వహణలో తనదైన ప్రత్యేకతతో ముందుండే శ్రీనివాస్ ఆచార్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి

పెనుబల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. పెనుబల్లి మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ శుభ్రం చేయాలని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రవి రాథోడ్, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఒరుగంటి రాము, గాయం నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కొనకళ్ళ వెంకటస్వామి, మండల కార్యదర్శులు వంగల సత్యనారాయణ రెడ్డి, కోట సుధాకర్, బీసీ మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, ఎస్సీ మోర్చా పేర్ల మహేష్, మహిళా మోర్చా భూక్య తిరుపతమ్మ, యువ మోర్చా కాటిన శివకృష్ణ, చెన్ను మోహన్ రావు, చావల బాబు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశానికి అనేక మంది ప్రాజ ఉద్యమకారులు అందించిన 'సురవరం'

**- విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగిన సుధాకర్‌రెడ్డి**

**- సురవరం ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతినబూనుదాం**

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



కొత్తగూడెం, ఆగస్టు 23 – ప్రభాతవార్త:

పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడేందుకు అనేక మంది ప్రజా ఉద్యమనాయకులను దేశానికి అందించిన ఉత్తమమైన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని అయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించి మృతిచెందారు. అయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించిన అనంతరం సుధాకర్ రెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనుంచి ఉద్భవించి, విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగి నాయకుడు సుధాకర్ రెడ్డి అని, విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూనే అనేక మందిని ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడే నాయకులుగా తీర్చిదిద్దిన నాయకుడు సురవరం అని కొనియాడారు. కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా పోరాటాల్లోనూ, ప్రజల పక్షాన పార్లమెంటులోనూ తన వానిని వినిపించి పరిపూర్ణమైన నాయకుడిగా తన జీవితాన్ని గడిపాడని, కార్మికులు, కర్షకులు, పేదల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం అయన చేసిన పోరాటాలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఆర్థిక, సామాజిక, అసమానతలు లేని భారతావని నిర్మాణం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రపంచంలో మార్క్సిజం, కమ్యూనిజం తప్ప మరొక సైద్ధాంతిక సిద్ధాంతేమేది సమాజంలో అంతరాలను తొలగించలేదని నమ్మి, ఆ వాస్తవాన్ని అనేక మందికి నాయకులకు అందించిన నాయకుడు సుధాకరరెడ్డి అని అన్నారు. కుల, మత, విద్వేషం లేని ఐక్య సామాజిక జీవనం గడపాలని కోరుకున్న నిజమైన దేశభక్తికలిగిన నాయకుడు సురవరం అని అన్నారు. అయన భౌతికంగా దూరమైనా అయన ఆలోచనలు, ఆశయాలు, అయన బాటలో నడుస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లడమే కమ్యూనిస్టు కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, సమైక్యతను, రాజ్యాంగాన్ని కాపాడే పోరాటాలను ఉధృతం చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మరణాంతరం కూడా తన శరీరం, తన జీవితం మొత్తం భారతీయ సమాజానికి అందించిన నాయకుడు సుధాకర్ రెడ్డి అని, నేటితరం యువతరానికి అయన స్ఫూర్తి, ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అంగ్రభాగాన నిలిచి ముందుకెళుతుందని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరనిలోటు

**- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 23 – ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపీ, సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రీయాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీ గా ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం కుటుంబ సభ్యులు, అభిమానులకు డాక్టర్ నయీమ్ ఖురేషి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడాలి

**- ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు వెంటనే నిర్వహించాలి**

**- సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్**

**ములకలపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



సీజనల్ వ్యాధుల బారిన నుండి ప్రజలను రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. మండల వ్యాప్తంగా ప్రజలు విషజ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్లు నిత్యం అందుబాటులో ఉండాలని ప్రజలకు సేవలు అందించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్తపరీక్షలు నిర్వహించాలని అన్ని రకాల టెస్టులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో దోమ తెరలు వెంటనే పంపిణీ చేయాలన్నారు. వర్షపు నీరు నీల్వ ఉన్న చోట బిచింగ్ చల్లించి నీరు నీల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలల్లో తక్షణమే పారిశుధ్య పనులు నిర్వాహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నిమ్మల మధు, బైరు ప్రసాద్, గోపాగాని లక్ష్మీనరసయ్య, సోయం కృష్ణ, మంచాల సారయ్య, నరేష్, ఉపేందర్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలి

**- ఎంపీడీవోకి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ వినతి**

**ములకలపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**



ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని, పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో కి వినతి శుక్రవారం ఇవ్వడం జరిగింది. మండలంలో పారిశుధ్య పనులు సత్వరం చేసి, డెంగ్యూ, మలేరియా, అంటూవ్యాధులు ప్రబలకుండా ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా వ్యవహరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోపారిశుధ్యం పనులు నిర్వహణలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవోకి వినతి పత్రం అందచేశామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోఉన్నటువంటి మురికి కాలువలు, రోడ్ల మరమ్మతులు, పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామాల్లోడ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల వ్యాప్తంగాపారిశుధ్య పనుల నిర్వహణలో ప్రభుత్వం విఫలం అవడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు జ్వరాలు సోకి తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ములకలపల్లి మండల వ్యాప్తంగాజనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి గ్రామాల్లోపారిశుధ్య పనుల వేగవంతం పై దృష్టి సారించాలన్నారు.ములకలపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హెల్త్ సెంటర్లలో 24 గంటలు ప్రత్యేక వైద్య చికిత్సలు జరిగేలా, వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండేలా మలేరియా, డెంగ్యూ, అంటు వ్యాధులు ప్రబలకుండా చికిత్సలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఆరోగ్యం పై అశ్రద్ధ వహిస్తున్నటువంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని శానిటేషన్ వర్క్ ముమ్మారం చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిదంగా గ్రామ పంచాయతీ కార్మికులు, పంచాయతీ కార్యదర్శుల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ మండల నాయకులు నకిరకంటి నాగేశ్వరరావు, యర్రగొర్ల రామారావు, బండారు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

**- నెట్‌వర్క్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్**

**- ఖమ్మం జిల్లాకు విడుదల కావలసిన రూ.50 కోట్లు బకాయిలు**

**- ఆరోగ్యశ్రీ సీఈవోకు లేఖ రాసిన టీఏఎన్‌హెచ్ఏ**

**ఖమ్మం ఆగస్టు 23 ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ, జర్నలిస్టు, ఉద్యోగుల ఆరోగ్య పథకం వైద్య సేవలను ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి నిలిపి వేయనున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్(టీఏఎన్‌హెచ్ఏ) ప్రకటించింది. బకాయిల చెల్లింపులో జాప్యం, ఆర్థిక భారం పెరగడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీఏఎన్‌హెచ్ఏ తెలిపింది. ఈ మేరకు ఆరోగ్యశ్రీ సీఈవోకు లేఖ రాసిన టీఏఎన్‌హెచ్ఏ... జనవరిలో ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.1,3001,400 కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. బకాయిలు గణనీయంగా పెరగడంతో చిన్న, మధ్య తరగతి ఆస్పత్రులను మూసివేసుకునే పరిస్థితి నెలకొందని టీఏఎన్‌హెచ్ఏ అధ్యక్షుడు వడ్డిరాజు రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలను 45 నెలల్లో చెల్లిస్తామని, ప్యాకేజీలను సవరిస్తామని మంత్రి ఇచ్చిన హామీ, ఆరు నెలలు గడిచినా అమలుకు నోచుకోలేదని లేఖలో పేర్కొన్నారు.ఈనెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ప్రభుత్వానికి లేఖ రాశారు. నిరుపేద మధ్యతరగతి వర్గాలకు ప్రాణవాయువుగా ఉన్న ఆరోగ్యశ్రీ సేవలు అర్థాంతరంగా నిలిపివేస్తే అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. సరైన వైద్యం అందక రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దారి తీయడంతో పాటు తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి సంకల్పించిన ఆరోగ్యశ్రీ పథకానికి ప్రస్తుతం కొనసాగుతున్న తెలంగాణ సర్కార్ హయాంలో ఆరోగ్యశ్రీ సేవలను అక్రమంగా నిర్మించలేదని అపవాదు కూడా ప్రజల నుంచి వ్యక్తమయ ప్రమాదం కూడా లేకపోలేదు. ఆరోగ్యశ్రీ సేవలు అంటేనే కాంగ్రెస్ పార్టీగా భావించే పరిస్థితి నుంచి చేయి జారిపోయే ప్రమాదం కూడా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నెట్వర్క్ ఆసుపత్రులకు బిల్లులు సకాలంలో మంజూరు చేయకుండా నెలల తరబడి కాలయాపన చేస్తూ ఉండటం వల్ల నెట్వర్క్ ఆస్పత్రుల్లో బకాయిల బిల్లులు కోసం ఆందోళన బాట పడుతున్నారు. అందులో భాగంగా ఇప్పటికే అనేక తప్పుదుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసినా కూడా ప్రయోజనం లేకుండా పోయింది. 14 నెలల కాలానికి కేవలం మూడు వారాలు మాత్రమే బిల్లులు చెల్లించారు. మిగతా సొమ్ము చెల్లించకుండా కాలయా పనులు చేస్తూ ఉండటం వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నడపడం తమవల్ల కావడం లేదని, సిబ్బంది జీతభత్యాలు, అద్దె భవనాలకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా, కరెంటు బిల్లులు, ఆపరేషన్ సమయంలో అయ్యే ఖర్చులు, మందులు ఇతరత్రా ఖర్చుల భాగం భారీగా పెరిగి జేబులో నుంచి డబ్బులు పెట్టుకోవలసిన పరిస్థితులు వస్తున్నాయని, ఇకపై ఈ సేవలు కొనసాగించలేమని హాస్పటల్ నిర్వాహకులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ఖమ్మం జిల్లాకు దాదాపు 50 కోట్ల రూపాయలు బకాయిల రూపంలో ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఈ కారణంగా బిల్లులు చెల్లిస్తేనే వైద్య సేవలు కొనసాగిస్తామని లేకపోతే తమ వల్ల కాదని తేల్చి చెప్పారు. ఇప్పటికే అనేకమంది ఆసుపత్రులలో చికిత్సలు పొందుతున్నారు. వేలాది మందికి ఆపరేషన్లు చేయాల్సి ఉంది. అత్యవసర సేవలు నిలువుగా చేస్తే దాని ప్రభావం సర్కార్ పై తీవ్ర స్థాయిలో ఉంటుంది అనడంలో సందేహం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి నెట్వర్క్ ఆస్పత్రుల నిర్వాహకులతో చర్చలు జరిపి యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# సురవరం మృతి పార్టీకి తీరని లోటు

**-కల్లూరి,రావులపల్లి**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. సురవరం మృతికి సంతాపంగా స్థానిక భద్రాచలం డివిజన్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు, మీసాల భాస్కరరావు, కొండబాబు మహేష్, పంచా సత్యానంద్, సాధనపల్లి సతీష్, కంభంమెట్టు శ్రీను రామారావు, ఉమా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.